స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 287 * హైద్రాబాదు 2—11—1963 శనివారం * 4 పేజీలు 7 నయాపైసలు

File Copy

101860

జైపూర్ ఎ. ఐ. సి. సి. సమావేశం

జైపూర్, నవంబరు 1

ప్రజాస్వామిక సోషలిజమే కాంగ్రెసు లక్ష్యముగా స్పష్టమైన రీతిలో నిర్వచించడము, కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనానికి చేపట్టిన కామరాజ్ పథకము ఆచరణలో ఇస్తున్న ఫలితాల సమీక్షించుకొనడం శనివారం 3, 4 తేదీలలో ఇక్కడ జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశపు ప్రధాన కార్యక్రమము. రాజస్థాన్ ఏక రాష్ట్రముగా ఏర్పడిన తరువాత ఎ.ఐ.సి.సి. సమావేశం జైపూరులో జరుగుతుండటం ఇదే మొదటి తడవ.

దక్షిణ వియత్‌నామ్‌లో బౌద్ధులకు విముక్తి

సింగపూర్, నవంబరు 1

దక్షిణ వియత్‌నామ్ యొక్క డి యమ్ ప్రభుత్వము జైళ్ళలో నిర్బంధించినట్టి అందరు బౌద్ధులు ప్రొఫెసర్లు అధ్యాపకులు విద్యార్థుల దక్షిణ వియత్‌నామ్ సాయుధ దళాలు విడుదల చేశాయని సైగాన్ రేడియో ప్రకటించింది.

దక్షిణ వియత్‌నామ్‌లో సైనిక విప్లవం

బౌద్ధవ్యతిరేకి దియమ్‌కు పదవీచ్యుతి

సింగపూరు, నవం 1

దక్షిణ వియత్‌నామ్‌లో సైనిక తిరుగుబాటుజరిగి దియం ప్రభుత్వం కూలద్రోయబడింది. దక్షిణ వియత్‌నామ్ అధ్యక్షుడు దియం నిర్బంధింపబడినాడు.

ధృవపడని వార్తలు కొన్ని దియం దక్షిణ వియత్‌నామ్ పొరుగునున్న కాంబోడియాకు ఒక పడవలో తలదాచుకున్నాడని సూచిస్తున్నాయి.

సైగాన్ రేడియో కథనం ప్రకారము, బౌద్ధులు విద్యార్థుల దక్షిణ వియత్‌నామ్ ప్రభుత్వము తీవ్రముగా అణచివేస్తున్నందున సాయుధ దళాలు పరిపాలనను వశపరచుకున్నాయని ప్రసిడెంట్ దియం ఉత్తర వియత్‌నామ్ కమ్యూనిస్టులతో రహస్యఒప్పందానికి దిగడానికి ప్రయత్నించాడని చెప్పబడుతున్నది.

మేజర్ జనరల్ డాంగ్‌వాన్ మిన్ నాయకత్వంలో ఈ తిరుగుబాటు జరిగింది. డాంగ్‌వాన్ మిన్ తిరుగుబాటు జరిపిన సైనిక జనరల్‌ల కమిటీ చైర్‌మెన్‌గా ప్రకటించుకున్నాడు. దక్షిణ వియత్‌నామ్‌లోని ప్రస్తుత పరిస్థితులను కమ్యూనిస్టులు తమకు అనుకూలముగా వినియోగించుకొనకుండా ఉండేదుకు తాము అధికారాన్ని వశపరచుకొన్నామని ప్రజలంతా సహకరించాలని ఒకవిజ్ఞప్తి చేశారు. జనరల్ మిన్ వయస్సు 40 సంవత్సరాలు. దక్షిణ వియత్‌నామ్ జనరల్ స్టాఫ్ ప్రధాన కార్యదర్శిగా ఇంతకు క్రితం వ్యవహరించాడు. ఇటీవలి వరకు ప్రసిడెంట్ దియంకు సైనికసలహాదారుగా పనిచేశాడు. ఈతను వైవాహికుడు.

ప్రసిడెంట్ దియం పరిపాలనలో తొమ్మిది సంవత్సరాలు వియత్‌నామ్ ప్రజలు అణగిపోయారని ఇప్పుడు ప్రజలు ఆశ చినరోజు వచ్చిందని జనరల్ మిన్ పేర్కొన్నాడని తెలుస్తున్నది. ఈ సైనిక విప్లవానికి రాజకీయోద్దేశాలు ఏమీలేవని అమెరికా అనుకూలమైన తిరుగుబాటేనని రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు.

....—....

ఒరిస్సాలో కలరాకు 270 మంది మృతి

భువనేశ్వర్, నవం 1

కటక్ జిల్లాలోని మూడు సబ్ డివిజన్‌లలో గత అక్టోబరు నెలలో కలరా వల్ల 270 కన్నా ఎక్కువ మంది చనిపోయారు. వాని వివరాలు ఇవి: కేంద్రపూర్‌లో 198, జాజ్‌పూర్‌లో 60 సాదర్‌లో 12; నిన్న ధామ్‌నగర్‌లో కలరా వల్ల ఇద్దరు చచ్చారు.

కైరాన్ విచారణ

న్యూఢిల్లీ, నవం 1

భారత సుప్రీం జీ ప్రధాన న్యాయమూర్తి కుధరంజన్ దాస్‌ను పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్ పై కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు చేసిన ఆరోపణల విచారణకు భారత ప్రభుత్వము నియమించింది.

రహస్యంగా జరుపబడే ఈ విచారణ నివేదిక ప్రభుత్వానికి 1964 ఫిబ్రవరి 1వ తేదీన అందచేయబడుతుంది.

రాష్ట్రపతికి జులై 13వ తేదీన పంజాబ్ ప్రతిపక్షనాయకులు అందచేసిన మెమోరాండములో చేయబడిన 21 ఆరోపణల మేరకే ఈ విచారణ పరిమితమై ఉంటుంది.

గవర్నర్ల రెండు రోజుల సమావేశం ముగింపు

న్యూఢిల్లీ, నవంబర్ 1

అంతర్రాష్ట్రీయ పరిస్థితి మరియు దేశరక్షణ కృషిని గూర్చి చర్చించిన తర్వాత రాష్ట్రాల గవర్నర్ల రెండు రోజుల సమావేశం నేడు సమాప్తమైంది.

ప్రధాని నెహ్రూ రక్షణ మంత్రి వై. బి. చ్యవన్ నేడు ఈ రెండు అంశాలపై చర్చను ప్రారంభించారు. రాష్ట్రపతిభవనంలో జరిగిన గవర్నర్ల సమావేశానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షత వహించారు.

అలీనరాజ్యాల సమావేశాన్ని జరిపేందుకు కొన్ని రాజ్యాలు చేస్తున్న ప్రయత్నం అణుఆయుధనిషేధ ఒప్పందము, జమ్మూ-కాశ్మీరు యుద్ధవిరమణ రేఖవెంట పాకిస్తాన్ కల్పిస్తున్న ఉద్రిక్తతల గూర్చి ప్రధాని నెహ్రూ వివరించారు. పాకిస్తాన్ నిర్యుద్ధ ఒప్పందప్రతిపాదనకు సుముఖత్వాన్ని దర్శించకపోతుండటం పట్ల ప్రధాని విచారాన్ని వ్యక్తంచేశారు.

నేటి సమావేశములో రక్షణమంత్రి వై. బి. చ్యవన్ దేశరక్షణ వ్యవస్థను బలపరచడానికి చేస్తున్న కృషిని వివరించారు. సైనికశిక్షణ కార్యక్రమాల పట్ల సంతృప్తిని వ్యక్తంచేశారు. రక్షణ సామగ్రి ఉత్పత్తి పరిస్థితి గూడా అభివృద్ధి చెందినదని మన దేశం ఇప్పుడు దురాక్రమణను తిప్పికొట్టడానికి సర్వసన్నద్ధమవుతున్నదని తెలిపారు.

శ్రీమతి బండారు నాయకేకు ప్రధాని నెహ్రూ ఆహ్వానం

కొలంబో, నవం 1

సిలోన్‌లోని భారతీయ వారసత్వం గల పౌరుల సమస్యల చర్చించడానికి సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావోను ఆమెకు అనుకూలమగు సమయంలో ఢిల్లీకి రావలసినదిగా ప్రధాని నెహ్రూ ఆహ్వానించారు.

ఈ ఆహ్వానాన్ని సిలోన్‌లోని భారత హైకమిషనర్ బి. కె. కపూర్ నేడు అందిచ్చారు.

—....—

పాక్ కుటిల నీతికి మరో నిదర్శనం

న్యూఢిల్లీ, నవం 1

పూంచ్ ప్రాంతంలోని ఇండియా, పాకిస్తాన్ల స్థానిక కమాండర్ల తో కాశ్మీరులోని సమితి పరిశీలకులు నిన్న జరుపదలచిన పాకిస్తాన్ కోర్కెపై వాయిదా వేయబడింది.

ఈ సమావేశం ఎప్పుడు జరిపి అనుకూలముగా ఉంటుందో పాకిస్తాన్ తెలుపలేదు.

పూంచ్ ప్రాంతంలో పాకిస్తానీలు జరిపిన విచ్ఛిన్నకరచర్యల విచారణపై సమితి పరిశీలకులను స్థానిక కమాండర్ల సమష్టి సమావేశాన్ని జరుపమని భారతప్రభుత్వం కోరింది. సమితి పరిశీలకులు పాకిస్తాన్ స్థానిక కమాండరును విచారించగా పూంచ్ పవర్ హౌస్‌కు నీరు సరఫరా చేసే కాల్వకు పాకిస్తానీలు గండికొట్టినట్లు ఆంగీకరించాడుగూడా. ఇప్పుడు పాకిస్తాన్ స్థానిక కమాండర్ల సమావేశాన్ని వాయిదా వేయమని కోరడం తాము చేసిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకొనడానికే నని భావింపబడుతున్నది ఈ కాలువ మరమ్మతు చేస్తున్న భారత కార్మికులపై పాక్ సైనికులు కాల్పులు జరుపుతూ మరమ్మతు పనిని పాగవివ్వడము లేదు.

—

ప్రసిడెంట్ ఆయూబ్ ఖాన్ అక్కసు

రావల్పిండి, నవం 1

భారతదేశం సైనికంగా బలపరచబడుతూంటే పాకిస్తాన్ చూస్తూ ఊరకొనజాలదని, చైనా సమాదానంనుండి రక్షణకయి భారతదేశం బలపరచబడుతున్నదని చెప్పబడుతున్నా ఈ సైనికశక్తిని ఎలా వినియోగిస్తుందో చూడాల్సి ఉన్నదని ప్రసిడెంట్ ఆయూబ్ ఖాన్ పాకిస్తాన్ రేడియో నుండి చేసిన ప్రసంగంలో వాపోయాడు.

భారతదేశం చైనాతో ఎప్పుడూ పోరాటానికి దిగలేదు పరికరం చైనాతో తిరిగి భాయిభాయిగా కలిపి పొరుగున ఉన్న పాకిస్తానుకు ఇతర చిన్నరాజ్యాలకు పీడాకరముగా పరిణమిస్తుందని అన్నాడు ఆయూబ్ ఖాన్.

జమ్మూ - కాశ్మీరులోను తూర్పు పంజాబ్‌లోను భారత సైన్యాలు ఈమధ్య విన్యాసాల జరిపాయని ఆయూబ్ ఖాన్ పేర్కొన్నాడు.

సరిహద్దు ప్రాంతాల్లో సంక్షేమ కృషి

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 1

సరిహద్దు లోతట్టు ప్రాంతాలలో మరికొన్ని సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు తీసుకోదగు చర్యలను గురించి నవంబరు 4, 5 తేదీలలో యిక్కడ జరుగనున్న కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ సమావేశంలో చర్చిస్తారు.

నేఫా, లడఖ్, లాహౌల్, స్పితీ, హిమాచల ప్రదేశ్‌లోని తిన్నాపూర్ జిల్లా, గుజరాత్‌లోని కచ్, బనాస్కంధ జిల్లాలలోనూ బాలవాడీలు, స్త్రీలకు చేతివృత్తులు, సాంఘిక విద్య, మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

తృతీయ ప్రణాళికా కాలములో అమలుపరిచే శిశు సంక్షేమ కార్యక్రమాలను గురించి రూపొందించిన నివేదికను ఈ సమావేశం పరిశీలిస్తుంది. శిశు సంక్షేమ కార్యక్రమాల విషయంలో కేంద్ర సంస్థకు సలహా, సహాయాలు అందచేయడానికి శ్రీమతి అచ్చమ్మ జి. మత్తాయ్ అధ్యక్షురాలుగా 7గురు సభ్యులతో ఒక సలహా సంఘాన్ని నెలకొల్పారు. శిశువుల పెంపకం, బాలల గ్రామాలు, బాలసాహిత్య రచన అట పరికరాలు, విద్యాప్రలోభ, వినోద దాయకమైన పరికరాల ప్రమాణీకరణ శిశుసంక్షేమానికి సంబంధించిన పరిశోధనలు, క్షేత్రసలహాశాఖ నిర్మాణము, సూచికా సాహిత్య ప్రచురణ, శిశుసంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నచోట్ల బాలవాడీల నిర్మాణము, బాలసేవికా శిక్షణ పథకాలు నిర్వహించాలని ఈ సలహా సంఘము సిఫార్సు చేసింది.

మన జవాన్‌లు, వారి కుటుంబాలకు సమకూరుస్తున్న సంక్షేమ సౌకర్యాలను గురించి రూపొందించిన నివేదిక ఈ సమావేశానికి సమర్పిస్తారు.

ప్రాథమిక క్షేత్ర సర్వేల నిర్వహణకుగాను సాంఘిక ఆర్థిక కార్యక్రమ, సమర్థవంతమైన స్వచ్ఛంద సంస్థలను ఎంచుకోడానికీ, రాష్ట్ర సంస్థ, అడ్‌హాక్ సంఘాలు పరిశీలించడానికి పథకాల తయారీకీ, ప్రతి రాష్ట్ర సంస్థకూ అదనముగా ఒక ఇన్‌స్పెక్టరు సాంకేతిక పదవిని మంజూరు చేయాలన్న ప్రతిపాదన పరిశీలనకు రాగలదు.

సమన్వయ సిద్ధాంతంపై సంక్షేమ విస్తరణ ప్రాజక్టులను తృతీయ ప్రణాళికాంతం వరకూ నిర్వహించడము, చతుర్థ ప్రణాళికలో వాటి భవిష్యత్తు, ఆరేళ్ళుగా అమలు జరుగుతున్న నగర సంక్షేమ విస్తరణ పథకాలకు ఆర్థిక సహాయ విధానం, మొదలైన అంశాలు చర్చనీయాంశాలలో వున్నాయి.

శ్రీమతి అచ్చమ్మ జి. మత్తాయ్

న్యూఢిల్లీ, నవం 1

సంక్షేమ సంస్థ సలహా సంఘ అధ్యక్షురాలు శ్రీమతి అచ్చమ్మ జి. మత్తాయ్ ఈ సంఘ సభ్యులతో ఒక సలహా సంఘాన్ని నెలకొల్పారు. శిశువుల పెంపకం, బాలల గ్రామాలు, బాలసాహిత్య రచన అట పరికరాలు, విద్యాప్రలోభ, వినోదదాయకమైన పరికరాల ప్రమాణీకరణ శిశుసంక్షేమానికి సంబంధించిన పరిశోధనలు, క్షేత్రసలహాశాఖ నిర్మాణము, సూచికా సాహిత్య ప్రచురణ, శిశుసంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నచోట్ల బాలవాడీల నిర్మాణము, బాలసేవికా శిక్షణ పథకాలు నిర్వహించాలని ఈ సలహా సంఘము సిఫార్సు చేసింది.

ప్రభుత్వం ఖర్చుచేస్తున్నా ప్రజల్లో అసంతృప్తి

అధికార అనధికారుల సయోధ్యద్వారా వాతావరణం మార్చబడాలని నిజామాబాద్ జిల్లా పరిషత్ సమావేశంలో ముఖ్యమంత్రి ఉద్బోధ

(గోలకొండ పత్రిక విలేఖరి) నిజామాబాదు, నవంబరు 1

అధికారులు అనధికారుల మధ్య పరస్పర సాన్నిహిత్యం అత్యవసరమనీ, ప్రజాస్వామ్యమును శక్తిమంతముగా తయారు చేయుటకు, ప్రణాళికలపై ప్రగాఢ విశ్వాసమును కలిగించుటకు ప్రభుత్వ అధికారులు అనధికారులు కృషి సల్పవలెననీ, గత బుధవారము జరిగిన జిల్లా పరిషత్తు ప్రత్యేక సర్వసభ్య సమావేశములో రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవరెడ్డి ఉద్బోధించారు.

నిజామాబాద్ జిల్లాలో ఎల్లారెడ్డి, కామారెడ్డి, ఆర్మూరు తాలూకాలు వెనకబడిఉన్నవనీ, ఇలాగే ప్రతి జిల్లాలో వాల్గయిదు తాలూకాలు వెనకబడే ఉన్నవనీ ఆయన పేర్కొన్నారు. నిజామాబాద్ తెలంగాణాలో శక్తిమంతమైన జిల్లా అనీ, ప్రజలలో సన్నిహిత సంబంధములు పెట్టుకొనుటకు వారం రోజులు ప్రతి జిల్లాకు వెళ్ళడానికి తాను సంకల్పించాననీ శ్రీ సంజీవరెడ్డి ఇక్కడ వెల్లడించారు.

ప్రభుత్వము కోట్ల కొలది డబ్బు ఖర్చు చేస్తున్న పటికీ కూడా ప్రజలలో అసంతృప్తి ఎందుకు ఉత్పత్తి అవుతున్నదో తెలుసుకొని తగువిధముగా నచ్చజెప్పవలయుననీ, పంచాయత్ సమితులు, పంచాయత్ కమిటీలు అభివృద్ధి రంగములో కృషి చేయవలయుననీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పంచాయత్‌రాజ్ పథకము అమలు జిల్లా ప్రజలలో చైతన్యం సంభవించిందనీ కాంగ్రెసుపార్టీ ప్రభుత్వ ప్రయోజనానికి కాకుండా యావత్తు ప్రజల లాభముకొరకు పథకాలురూపొందించబడినవనీ ముఖ్యమంత్రి అన్నారు. ప్రజాస్వామ్యములో పోటీ అవసరమే, కాని నేడు అక్రమముగా, అన్యాయముగా, లంచగొండితనము ప్రబలుతున్నదనీ వేలకొలది డబ్బు ఖర్చుచేసి పట్టు సంపాదించడం జరుగుతున్నదనీ ఈన్ని అరికట్టి వచ్చే సంవత్సరం పంచాయత్ ఎన్నికలు సజావుగా జరుపుకొని ఈ జిల్లా ఆంధ్రప్రదేశ్‌కు మార్గదర్శి కావలయుననీ ఆయన కోరారు. సమితులకు, జిల్లా పరిషత్తులకు కేటాయించిన నిధులుదుర్వినియోగము కాకుండా చూడవలయునని శ్రీ సంజీవరెడ్డి ఒక సమితిలో సన్నికీ శాఖలకు కేటాయించి 9 శాఖులలో 7 శాఖలను సమితిఅధ్యక్షులు తమకు సంబంధించిన దగ్గరి బంధువులకు కేటాయించినారనీ ఉదహరించి ఇటువంటి పద్ధతులు శిక్షార్హములనీ అన్నారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ కోటపల్లి హన్మంతరెడ్డి సన్మాన పత్రము సమర్పించారు.

ఆర్మూరుతాలూకాలోని మోర్తాడు సమీపమునఉన్న వాగుపయిన వంతెన నిర్మాణము అత్యవసరమనీ కరీంనగరు, వరంగల్ జిల్లాల పయాణీకులకు వర్షాకాలంలో చాలా అంతరాయము కల్గుచున్నదనీ, మాంజా నదిపై కిష్టాపురం వద్ద వంతెన నిర్మించిన బాన్సువాడ, మదనూరు తాలూకాలు చాల దగ్గర కాగలవనీ, ఈ వంతెనలు వ్యాపారదృష్ట్యా కూడ చాలా ప్రాముఖ్యత వహించగలవనీ శ్రీ హనుమంతరెడ్డి సూచించారు.

జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ నార్ల లింగయ్య కృతజ్ఞతలు చెప్పారు.

గిరిరాజ్ కళాశాలలో

ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో ప్రణాళికా వారోత్సవాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవంచేశారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. నటరాజన్ అధ్యక్షతవహించారు. కాలేజి విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ పి. ఓమ్ లా స్వాగత ప్రసంగం చదివారు. ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణమూర్తి ప్రణాళిక గురించి విపులముగా వివరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. నటరాజన్ ఉపన్యసిస్తూ పెద్ద ప్రాజెక్టుపైన కోట్లు వెచ్చించిన సత్వరము లాభము కలుగదనీ, చిన్న ప్రాజెక్టులను నిర్మించినచో సత్వరము లాభము ఉండగలదన్నారు. పెద్ద ప్రాజెక్టులు కేంద్రము నిర్వహించవలయునన్నారు.

(చివర పేజీ చూడుడు)

జంటగా జీవించబోతున్న రోదసీయాత్రిక జంట

మాస్కో, నవం 1

ప్రపంచంలో తొలిసారిగా కలిసి రోదసీయాత్ర కావించిన అంతరిక్షయాత్రికజంట వాలెంటీనా తెరిష్కోవా 25, మేజర్ ఆండ్రియాన్ నికొలయేవ్ [33]లు రేపు వివాహ మాడబోతున్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ వివాహం భారీ యెత్తున అందరికీ తెలిసేట్లు జరుగదట. 60 లక్షల మంది నివసిస్తున్న మాస్కో నగరంలో ఏదో ఒక మ్యారేజి రిజిస్టరు ఆఫీసుల్లో జరుగుతుందని తెలుస్తున్నది.

గొల్లస్త్రీ హత్య

హైదరాబాద్, నవం 1

గూడూరు తాలూకా పోతులాలెంలో గత మంగళవారం రాత్రి ఆముల కావమ్మ అను గొల్లస్త్రీని చావగొట్టి రు 200 విలువగల బంగారు నగలు ఆమె మేని నుండి దొంగిలించారట.

ఈ సందర్భంగా పోలీసులు మేకల బాలకృష్ణారెడ్డిని, బలరామిరెడ్డిని అరెస్టు చేసి వారి వద్ద బంగారు నగల స్వాధీనపరచుకున్నారు.

పాకిస్తాన్ అభూతకల్పనల్లో తారస్థాయి పరిస్థితి

భారత సైనికులు బేతర్‌లోయలో దండయాత్ర ప్రారంభించగా తాముత్రిప్పికొట్టినట్లు ప్రచారం

కరాచీ, నవం 1

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖవెంబడి బేతర్‌లోయ ప్రదేశంలో ఆజాద్ కాశ్మీర్ పోలీసులకు- భారత సాయుధ దళాలకు సంఘర్షణ జరిగినట్లు నిన్న రేడియోపాకిస్థాన్ ఒక వార్తనుప్రసారం చేసింది.

భారతీయ దళాలు భారీ యెత్తున దాడికి ఉపక్రమించగా ఆజాద్ కాశ్మీర్ పోలీసులు వారిని తరిమికొట్టినట్లుపాకిస్థాన్ రేడియో వ్యాఖ్యానించింది. ఈ వర్తమానం ముజఫరాబాద్ నుండి అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్థాన్ ద్వారా అందింది.

భారతదళాలు మొన్నమధ్యాహ్నం 12-30 లకు శతఘ్నులతో కాల్పులు ప్రారంభించారనీ రెండు గంటలలో 2 వేలరౌండ్లు కాల్చారనీ బేతర్‌లోయలో ప్రవేశించిన భారతీయ దళాలు ఆజాద్ కాశ్మీర్ పోలీసుల ఎదురుదాడికి నిలువలేక సాయంత్రం నాలుగు గంటలకు వెనుకంజ వేసి తిరోగమించాయనీ పాకిస్థాన్ వార్తాసంస్థ తన కథ అల్లింది. అయితే ఈ సంఘటన వల్ల యెదురు చనిపోయింది తెలియరాలేదటకూడా. బేతర్ లోయలో వారం దినాలక్రితం నుండి భారతీయ దళాలు దురాక్రమణకు పూనుకుంటున్నట్లు అక్టోబరు 24న 200 మంది భారతీయ సైనికులు సివిలియన్ దుస్తుల్లో ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలో ప్రవేశించి బేతర్ నది నీటిని తమ వైపు మళ్ళించుకున్నారనీ కూడా పాకిస్థాన్ వార్తాసంస్థ వార్తపంపింది.

భారత ప్రతినిధి ఖండన

పాకిస్థాన్ ఆరోపించినట్లు భారతదళాలకు ఆజాద్ కాశ్మీర్ పోలీసులకు మధ్య బేతర్‌లోయ ప్రాంతంలో యెట్టి సంఘర్షణ గాని జరుగలేదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి గతరాత్రి ఖండించారు

నిన్న మధ్యాహ్నం 1 గంట సమయంలో ఐక్యరాజ్యసమితి పరిశీలకులు స్థానిక సైనికాధికారితో సహా బేతర్ కాలువ కట్టకు పాకిస్థానీలు కొట్టిన గండ్లనుగురించి పరిశీలించడానికిభారత ప్రభుత్వం కోరికపైవైలు దేరారు. ఈ పరిస్థితిని భారత సేనల దాడిగా పాకిస్థాన్ చిత్రించి తమవారుచేసిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నది. అంతేకాక అక్టోబరు 26 న పాకిస్థాన్ స్థానిక సైనికాధికారి సమితి పరిశీలకుల బృందం ముందు పాకిస్థానీలే బేతర్ కాలువ కట్టకు గండికొట్టినట్లు ఒప్పుకొని ఉన్నాడు కూడాను.

భారత ప్రతినిధి ఈవివరాలను నిన్న తిరిగి వెల్లడించారు.

సింధు నదీ జలాల ఒప్పందానికి సంబంధించినభారతకమిషనర్ శ్రీ పాంచ్ సి. కాలాల్ బేతర్ నాలా ద్వారా పూంచ్ నగరానికి నీటి సప్లయి తక్షణం అందించవలసిందిగా పాకిస్థాన్ కమిషనర్‌కు తంతి పంపారు. నీటి సప్లయి ఆపడం సింధు జలాలఒప్పందానికి ఉల్లంఘనఅవుతుందని హెచ్చరించబడింది కూడా. పాకిస్థాన్‌లోని రెంకిపాన్ ప్రాంతంనుండి యుద్ధవిరమణరేఖ వరకు బేతర్ నాలాను భారత కమిషన్ పరిశీలించేట్లుఏర్పాటుచేయాలనికూడా భారత కమిషనర్ తంతిలో కోరారు.

ఈలోగా చేరుతున్న వార్తలను బట్టి గమనిస్తే పాకిస్థానీలు నాలాకట్ట భాగు చేస్తున్న భారతీయులపై కాల్పులు సాగిస్తూనే ఉన్నారని తెలుస్తున్నది.

చాక్నాట్ వివాదం

చాక్నాట్ గ్రామాన్ని భారతదేశం కబళింపజూస్తున్నప్రయత్నాలనేమైనా సరే పాకిస్థాన్ నిరోధించ దలచినట్లు పాకిస్థాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు మళ్ళీ ఒక ప్రకటన చేశారు. యుద్ధవిరమణ రేఖవరకూ జమ్మూ - కాశ్మీర్ ప్రభుత్వానికి పాలనాధికారం ఉన్నదన్న భారత ప్రకటన నిరాధారమనీ నిజానికి విరుద్ధమనీ కూడా ఆతడు అన్నాడు.

....—....

జోర్డాన్ మంత్రివర్గ పునర్నిర్మాణం

అమ్మాన్, నవం 1

జోర్డాన్ రాజు హుస్సేన్ గతరాత్రి తన మంత్రివర్గాన్ని పునర్నిర్మించాడు.

ఆతడు ముగ్గురుమంత్రుల రాజీనామాల్ని ఆమోదించి ప్రధానమైన విదేశాంగ మంత్రిపదవికి ఒక కొత్త వ్యక్తిని నియమించాడు.

జోర్డాన్ ఎగువసభ అధ్యక్షుడుగా డిప్యూటీప్రధానిని నియమిస్తూకూడా హుస్సేన్ రాజు ఒక ప్రకటనచేశాడు.

....—

క్యూబాతో మొరాకో దౌత్యసంబంధాలు తెగతెంపులు

రబత్, నవంబరు 1

క్యూబాతో దౌత్య సంబంధాలను మొరాకో నిన్న తెగతెంపులు చేసుకుంది, కైరో నుండి డెమాస్కస్‌ను డిపోజ్ చేసిన రాజకీయ ప్రతినిధుల్ని ఉపసంహరించుకున్నది కూడా.

ఇండియాలో పెట్టుబడి పెట్టడానికి విదేశీ పెట్టుబడిదార్ల మోజు

న్యూఢిల్లీ, నవంబరు 1

గత సంవత్సరం అక్టోబరులో చైనాదాడి తరువాత భారత దేశమందు తగ్గినట్టి విదేశీ పెట్టుబడులు తిరిగి యథాస్థాయిలోకి రాగలవని అధికార వర్గాల అంచనా.

ఈమధ్య విదేశాలకు వెళ్ళిన భారత ఆర్థిక మంత్రాంగ ఉన్నతాధికారులకు అక్కడి వాణిజ్య వ్యాపార వర్గాలు భారత దేశములో పెట్టుబడుల పెట్టుటకు ఆసక్తినికనబరచారట.

కామన్‌వెల్తు దేశాలలోఆస్ట్రేలియా తరువాత భారత దేశాన్నే తాము పెట్టుబడుల పెట్టుటకు అనువైన దేశముగా విదేశ పెట్టుబడిదార్లు భావిస్తున్నారు. దీనికి కారణము మొదటిది భారతదేశములోగల రాజకీయ స్థిరత్వము రెండవది ఆర్థిక పరిస్థితులు గూడా నిలకడగా ఉండి వివిధ ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు పెర్గుతున్నాయి. ఇక్కడి ఆర్థికస్థితిఅభివృద్ధి దశలో ఉన్నది.

దీపావళి సమీపిస్తున్నది

మీరు ప్రకాశవంతంగా వుండుటకు

మా సహాయం పొందండి.

మా డ్రైక్లీనింగ్- డైయింగ్- డార్నింగ్

ద్వారా మీ కర్టెన్లు- కవర్లు- కార్పెట్లకు

నూతన వెలుగునిచ్చును.

అఖరుక్షణంలో రద్దీలేకుండా ఇప్పుడే తీసుకొనిరండి.

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

A. A.

యెమెన్‌లో సమితి పరిశీలక బృందం

కొనసాగించడానికి ఉథాంట్-నిర్ణయం

న్యూయార్క్, నవం 1

ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ యెమెన్‌లో సమితి పరిశీలక బృందాన్ని- కొనసాగించడానికే నిర్ణయిస్తూ ఒక ప్రకటన చేశారు. అంతకు మునుపు పరిశీలకబృందం ఉపసంహరణకు ఉథాంట్ ఒక నిర్ణయాన్ని ప్రకటించి ఉన్నారు. కాని సౌదీఅరేబియా విధానంలో మార్పు రావడంవల్ల యెమెన్‌లో పరిశీలక బృందాన్ని నిలుపడానికే ఇప్పుడా నిర్ణయాన్ని మార్చారు.

పాకిస్తానీ పోలీసుల కాల్పులకు ఒక భారత కార్మికుని బలి

బేతర్ కాల్వకట్ట గండి పూడ్చుతున్నప్పటి సంఘటన

జమ్మూ, నవం 1

జమ్మూకు 5 మైళ్ళ దూరానగల బేతర్ కాలువ కట్టను పాకిస్తానీలు గండికొట్టగా దాన్ని పూడ్చడానికి పూనుకొని పనిచేస్తున్న భారతీయ కార్మికులపై పాకిస్తాన్ పోలీసులు అక్టోబరు 22వ కాల్పులు జరిపినందున ఒక భారతీయ కార్మికుడు చనిపోయాడు.

బఫర్ ప్రాంతంలో తెల్లజాండాపట్టుకొని వెళ్తున్న ఒకసమితి పరిశీలకునిమీద కూడా పాకిస్తానీ పోలీసులు కాల్పులు జరిపారు. కాని ఆతడు గాయపడకుండా తప్పించుకోగలిగాడు.

బేతర్ కాలువ కట్టకు పాకిస్తానీలు గండికొట్టడం, మరమ్మతుచేయబోయిన కార్మికులపై పాకిస్తాన్ పోలీసులు కాల్పులు జరపడం మున్నగు సంఘటనలవల్ల పూంచ్‌నగరంలో ప్రజలుమాత్రం ఏమీకలగుండు పడడంలేదు గండిపూడ్చడానికి 300 మంది కార్మికులు పరిశ్రమిస్తున్నారు. పూంచ్‌కు నీటి సప్లయి ఇతరత్రా ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. జమ్మూనుండి ఒక జీపెల్ ఇంజన్ కూడా పూంచ్‌కు పంపబడింది. ఒకటి రెండు దినాల్లో విద్యుచ్ఛక్తిపరిస్థితిపూంచ్ చక్కబరచబడగలదనుకుంటున్నారు.

స్కాటింగ్ ప్రదర్శనవద్ద ప్రేలుడు ప్రమాదంలో 62 మంది మరణం

ఈ అసాధారణ సంఘటనలో మరో 150 మందికి గాయాలు

ఇండియానాపోలిస్ (ఇండియానా), నవం 1

నిన్న ఇక్కడ ఒక బ్రహ్మాండమైన స్కాటింగ్ ప్రదర్శనం జరుగబోతుండగా పెద్ద ప్రేలుడు ప్రమాదం సంభవించి 62 మంది చనిపోయారు, 150 మంది గాయపడ్డారు.

స్కాటర్లు మొత్తం 48 మంది తుదిపోటీ ప్రదర్శనానికి సిద్ధమవుతుండగా ఈ ప్రేలుడు సంభవించింది. వారెవరూ గాయపడలేదు. భవనమాత్రం తునాతునకలైందిగాని స్కాటింగ్ ప్రదర్శకుల బృందానికి చెందిన బ్యాండు వాయిద్యగాండ్రు మాత్రం యథారీతిగా బ్యాండువాయిస్తూనే ఉన్నారు. దానివల్ల ప్రేక్షకుల్లో అలజడి భయోత్పాతం కొంత తగ్గింది.

ప్రేలుడువల్ల మనుష్యుల శరీరాలు ఎగిరిపోయి భవనపు కప్పులకు, గోడలకు తాకి వేలాడ కూర్చున్న వారిమీద పడ్డాయి.

ఈ స్కాటింగ్ ప్రదర్శనను చూడడానికి దాదాపు 6 వేలమంది ఆ భవనంలో కూడారని అంచనా వేశారు.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టికారణమువల్ల నైనా స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GO T REED) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును.

షరా! ఆదివారము నాడు కూడా తెరువబడియుండును.

సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 9 వరకు.

మేనేజర్ కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

నాంపల్లి చమన్, సయీదియాలాజ్ ఎదుట, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్- (ఆం. ప్ర.)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

2 నవంబరు 1968

శని వారము

బెహతరీన్ ..... బేతర్‌నాలా!

—(o)—

మన పూర్వ సిద్ధాంతకారులు ఎంతకూ ప్రేమ, సామరస్యమూ, పరోపకార పారీణతలను దృష్టిలోనే ఉంచుకొని నిర్వచనాలు చేశారు గాని ద్వేషము, దురుద్దేశమూ, పరాపకార పారీణతలను గూర్చి యోచించినట్లే లేదు. అది వారి నిష్కలుష హృదయానికి నిదర్శనమేగాని వారి మేధాలోపానికి మాత్రం ప్రతీక కాదు. అందుకనే పూర్వంనుండి "ప్రేమ గుడ్డిదీ" అనే నిర్వచనమే మనకు పరిచయమైంది. ద్వేషం కూడా గుడ్డిదేనని ఇప్పుడు పాకిస్థాన్ ప్రవర్తనవలన మనకు రూఢి అవుతున్నది.

భారతదేశం మీద ద్వేషంతో పాకిస్థాన్ చైనాతో కూడా చేతులు కలుపసాహసించిన ఉదంతమంతా ఇప్పుడు తిరుగతోడుకొని లాభం లేదు. ప్రపంచానికే పాకిస్థాన్ సిగ్గు-సిద్ధాంతాలు లేని దేశమని స్పష్టపడిపోయింది. ఇప్పుడు పాకిస్థాన్ భారత దేశం మీద అపవాదాలు ప్రచారం చేయడంలో, విద్వేషాన్ని నూరిపింగడంలోను నిమగ్నమై ఉంది. కేవలం పత్రవ్యవహారంగానే ఉండకుండా ఈ విద్వేషాన్ని చిత్రవ్యవహారంగా కూడా మార్చాలని పాకిస్థాన్ ఉవ్విళ్లూరింది కాబోలు! దానికి వెంటనే బెహతరీన్ అవకాశం-బేతరునాలా దొరికింది!!

కాశ్మీర్‌లో పూంచ్ నగరానికి బేతర్ నాలా నుండి నీళ్లు సరఫరా అయితేనే విద్యుచ్ఛక్తి లభిస్తుంది. సింధు జలాల ఒప్పందము క్రింద ఇప్పుడున్న పథకాల నేమీ మార్చరాదని, వాటికి "ధోకా" తేరాదనీ ఇండియాతో పాటు పాకిస్థాన్ కూడా ఒప్పుకొని సంతకం చేసింది. అయితే నేమి? పంచశీల జపం చేస్తూ పవిత్ర భారత దేశాన్ని వెన్నుపోటు పొడవదలిచిన ముష్కర చైనా దానవత్వంతో స్నేహం కలిపిన పాకిస్థాన్‌కు ద్వేష భావముతో పాటు దోహచింతన కూడా పెరిగింది. తోడుగా బుకాయింపు వ్యవహారం కూడా ఒంటపట్టింది. అందువల్ల పూంచ్ నగరానికి విద్యుచ్ఛక్తిబంద్ చేయాలని పాకిస్థాన్ తలలో కొత్తపురుగు భావాలను తొలిచింది. పూంచ్‌కు నీరు రాకుండా బేతరు నాలా కట్టకు గండి కొట్టింది. దాన్ని బాగు చేసుకోడానికి వెళ్ళిన భారతీయులపై కాలు\లుజరిపితే ఒక కార్మికుడు చనిపోయిన వార్త కూడా మనకు అందింది. ఈ కాల్పులు జరిపే మోజులో పాకిస్థానీలు ఐక్యరాజ్యసమితి పరిశీలకుల మీద కూడా కాల్పులు జరిపారు. ద్వేషము కూడా గుడ్డిదనడానికి ఇంతకన్న మరే నిదర్శనము కావాలి ప్రపంచానికి?

అక్టోబరు 26వ తేదీన బేతరు నాలా ప్రాంతపు పాకిస్థాన్ సైనికాధికారి సమితి పరిశీలకుల ముందు నాలాకు గండి కొట్టిన వారు పాకిస్థానీయులేనని ఒప్పుకున్నాడు. కాగా సింధునదీ జలాల ఒప్పందాన్ని పాకిస్థాన్ ఉల్లంఘించిన అంశం సుప్రతిష్ఠితమైంది. ఆ తర్వాత పాకిస్థాన్ ఇక కట్టుకథ లల్లడం ప్రారంభించింది. భారత సైనికులు సివిలియన్ దుస్తుల్లో ఆజాద్ కాశ్మీరు ప్రాంతములో ప్రవేశించారట. మెషిన్ తుపాకులతో రెండు గంటలలోనే రెండువేల రౌండ్లు కాల్చారట. ఇంత మార్పలాన్నీ అంత మందుగుండు ఉన్నప్పటికీ కూడా ఆజాద్ కాశ్మీరు "పోలీసులు" తిప్పికొడితే తట్టుకోలేక మూడు గంటలలోపలే వెనక్కు మరలారట! కాకమ్మ కథలల్లడం బహుశా పాకిస్థాన్ తన కొత్త స్నేహరాజ్యం చైనా వద్ద నేర్చుకొని ఉండవచ్చు. ఇంత వరకూ ద్వేషాన్ని ప్రజ్వలింపజేయడమే గాని కట్టుకథలల్లి తమచర్యల్ని ఎదుటివారి చర్యలుగా చిత్రించి ఘోషపెట్టడం పాకిస్థాన్‌కు అలవాటు లేదు. ఇప్పుడా విషయములో కూడా చైనా శిష్యరికం వలన పాకిస్థాన్ ఆరితేరినట్లు ఈ బెహతరీన్ అవకాశం-బేతరునాలా వ్యవహారంలో తేలిపోతున్నది.

ఈమధ్య పాకిస్థాన్ కాకమ్మ వ్యవహారం మరోటి ప్రస్తావిస్తూ వస్తున్నది. అదే చాక్నాట్ గ్రామం వివాదం. యుద్ధ విరమణ రేఖకు ఈ వైపున ఉన్న చాక్నాట్ గ్రామాన్ని భారత దేశం ఆక్రమించుకో జూస్తున్నట్లు అసలు దానిపై అధికారము తమదైనట్లు పాకిస్థాన్ వాదించడం ద్వేషం వలన కళ్లు పచ్చబడికాకపోతే భూగోళాన్నీ, యుద్ధవిరమణరేఖ అస్తిత్వాన్నీ ఐక్యరాజ్యసమితి పరిశీలకులు అప్రమత్తతను తలక్రిందులు చేయగలమన్న ధైర్యంతోనా?

కాబట్టి ద్వేషం గుడ్డిదన్న సిద్ధాంతానికి చారిత్రక నిదర్శనముగా నిలిచిన పాకిస్థాన్‌పట్ల జాలిపడక తప్పదు. గుడ్డివాడు ఏనుగ కాలు పట్టుకొని చూసి ఏనుగ స్తంభము వలె ఉందని వాదించితే ఎంతవిలువ ఇస్తామో పాకిస్థాన్ చాక్నాట్ మాదే అన్నా, బేతరునాలా ప్రాంతానికి భారత సేనలు దాడి వచ్చాయన్నా అంతకన్న యెక్కువ విలువ ఇవ్వజాలము.

ఇంతకూ పాకిస్థాన్ గ్రుడ్డి ధృతరాష్ట్రునివంటిది, మరి వెనుక నిలిచిన శక్తి ఏ చైనా దుర్యోధనుడో. కృష్ణుడిని సభా భవనంలోనే కట్టివేయాలన్న "బల్ చక్కని యూహ పుట్టినట్లు" ఇప్పుడు పాకిస్థాన్‌కు బెహతరీన్-బేతరునాలా ఊహ దొరికింది. మనకు కర్తవ్యం అప్రమత్తత ఒక్కటే.

....—

పిడుగుపడి 13 గురి మృతి

టనానరివ్ (మెడగాస్కర్), నవం 1

టనానరివ్ రహదారిపైగల ఆంటరబీ అను నగరానికి 80 కిలోమీటర్ల దూరానగల అంబోహిబరీ అనుచోట తుఫాను తాకిడికి తలదాచుకుంటున్న జన ఉన్న ఒక భవనంపిడుగుపడి 13 మంది చనిపోయారు; మరో 33 మంది గాయపడ్డారు.

శోభకృత్ నామ సం॥ కార్తిక బ॥ పాడ్యమి వ 2-33 భరణి ప 1-35 రా వ 12-6 మొ॥ 1-30 వరకు (శాలివాహన శకము: 11-8-1885) 2-11-1968 శని వారము

"గగనంబు నంజను టుడుగుము తగంగం బాదప్రచారి తన చనుమిథిలా నగరమునకు నమ్ముని మాన్యగుణుం గను మోక్షధర్మ మతం డెఱిఁగించున్."

—భారతము (శాంతి)

చందూలాల్ బారాదరీ పారిశ్రామిక క్షేత్రం

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం: మౌలాలీలో మరోటి ఏర్పాటవుతున్నట్లు వెల్లడి

హైదరాబాద్, నవం 1

నిరుద్యోగులకు ఉపాధి కల్పించవలసిన కర్తవ్యం ప్రభుత్వానికి ఉందనీ గ్రామ ప్రాంతాల్లో ఈ కర్తవ్య నిర్వహణ దృష్టితోనే పారిశ్రామిక క్షేత్రాలు ఏర్పాటవుతున్నాయనీ నిన్న చందూలాల్ బారాదరీలో పారిశ్రామిక క్షేత్రాన్ని ప్రారంభిస్తూ అన్నారు. రాష్ట్ర పారిశ్రామికీకరణ కృషిలో మరో పారిశ్రామిక క్షేత్రం మౌలాలీవద్ద ఏర్పాటవుతున్నదన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి నంతమాత్రాన సరిపోదు. పరిశ్రమలతో పాటుగా కార్మికులకు వసతి వాడల నిర్మాణం సమస్య ఎదురవుతుంది. కాబట్టి పరిశ్రమల్ని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పరచాలిగాని ఒకేచోట కేంద్రీకరించరాదని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

శ్రీమతి రోడామిస్త్రీ ఎం.ఎల్.ఏ) చిన్నతరహా పరిశ్రమలకు చవుకలో విద్యుచ్ఛక్తి లభించేట్లు ధరలు తగ్గించాలని కోరినందుకు జవాబిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చిన్నతరహా పరిశ్రమలపట్ల ఎల్లప్పుడూ ప్రభుత్వం సానుభూతికలిగి ఉంటుందనీ చీలేరు, కొత్తగూడెం, రామగుండం, విద్యుత్పథకాలు పూర్తయితే విద్యుదవసరాలన్నీ తీరగలవని అన్నారు గ్రామాల్లో జీవనోపాధి సరిగా లభించనివారుంటున్నందున చిన్నపరిశ్రమలు ఎక్కువగా గ్రామాల్లో స్థాపించాలనీ ఎగువ మధ్యతరగతి పారిశ్రామికులకు సాంకేతికజ్ఞానం అందించాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

సమావేశానికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. ప్రస్తుత మద్రాసువంటి పొరుగు రాష్ట్రాలకన్న వెనుకబడి ఉన్నప్పటికీ త్వరలోనే ఆంధ్రప్రదేశ్ కూడా పారిశ్రామిక ప్రగతి సాధించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు. విద్యుచ్ఛక్తి రేట్ల సూర్పు విషయము ఆలోచించడానికి ముఖ్యమంత్రి ఒక కమిటీ నియమించినట్లు కూడా మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య తెలియజేశారు. చిన్నతరహా పరిశ్రమలకు ప్రభుత్వం సబ్సిడీ విస్తరిస్తారన్నారు.

చందూలాల్ బారాదరీపారిశ్రామిక క్షేత్రం పారిశ్రామికుల సంఘం అధ్యక్షులు శ్రీమతి రోడామిస్త్రీ విద్యుచ్ఛక్తి రేట్లతగ్గింపునకు విజ్ఞప్తిచేశారు. ముడిపదార్థములు లభించడం కూడా ఇబ్బందిగా ఉందనీ ఈ విషయమై కేంద్రంతో సంప్రదించాలనీ కూడా ఆమె రాష్ట్రాన్ని కోరింది.

రాష్ట్ర పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ బి.ఎల్. ఓట్స్ పారిశ్రామిక క్షేత్రాలకు సంబంధించిన నివేదికను సమర్పించారు. సనత్‌నగర్, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్లు, కడప, సామర్లకోట, నంద్యాలలో పారిశ్రామిక క్షేత్రాలు పనిచేస్తున్నాయన్నారు. ప్రయివేటు పెట్టుబడిదారులు పారిశ్రామిక క్షేత్రాల ఏర్పాటుకు ముందుకువస్తే వారికి భవన నిర్మాణ వ్యయములో 60 శాతం ఋణంగా ఇచ్చి సాయపడడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని శ్రీ ఓట్స్ తెలిపారు.

పరిశ్రమలశాఖ సంయుక్త డైరెక్టర్ శ్రీ కె. పి. రావు కృతజ్ఞతలు తెలిపారు.

మాస్కో ఒప్పందంపై సమితి రాజ్యాల సంతకాలు

సమితి రాజకీయ సంఘంలో తీర్మానం ఆమోదం

న్యూయార్క్, నవం 1

మాస్కోలో కుదిరిన పాటిక అణ్వస్త్రాల మీద ఒప్పందంమీద సభ్యదేశాలన్నీ సంతకాలు చేయాలని కోరుతూ ఐక్యరాజ్య సమితి రాజకీయ సంఘం తీర్మానం ఆమోదించింది.

మొన్న 17 రాజ్యాలు ప్రవేశపెట్టిన ఈ తీర్మానంపై నిన్న ఓటింగ్ జరుగగా 97 అనుకూలముగాను ఒకరు వ్యతిరేకంగాను ఓటు చేశారు వ్యతిరేకంగా ఓటుచేసినది అల్బేనియా మాత్రమే. ఫ్రాన్స్, క్యూబా, కేంద్ర ఆఫ్రికన్ రిపబ్లిక్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేదు. కాంబోడియా తాను ఓటింగ్‌లో పాల్గొనడంలేదని ముందుగా ప్రకటించింది.

—...—

గోమతినది వరదలవల్ల 5 వేల మందికి నిరాశ్రయత

ఢాకా, నవం 1

తూర్పు పాకిస్థాన్‌లో గోమతినదిలో వరదలవల్ల 5 వేలమంది నిరాశ్రయులైనట్లు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. కొమిల్లా నగరం వద్ద ఈ నది ఒడ్డుకోసింది.

భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో వెనుకపాటు

పొరుగు రాజ్యం దండయాత్రవల్ల ఫలితమని శ్రీ ఎస్. ఏ. డాంగే

మాస్కో, నవం 1

పొరుగు రాజ్యం (కమ్యూనిస్టు చైనా) భారతదేశంమీద దాడిజరిపిన ఫలితంగా భారతదేశపు ట్రేడ్‌యూనియన్ ఉద్యమంలోను, ప్రజాస్వామికోద్యమంలోను కొంత వెనుకపాటు సంభవించినట్లు ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఏ.డాంగే ఇక్కడ అన్నారు.

క్రెమ్లిన్ ప్రాసాదంలో జరిగిన సోవియట్ ట్రేడ్ యూనియన్ల 13వ మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ డాంగే శాంతియుత సహజీవనానికి వాగ్దానం చేసిన పొరుగు దేశం నుండి ఎన్నడూ భారతదేశంఇటువంటి దండయాత్రను ఊహించలేదనీ అందువల్ల దేశంలో ఉద్యమాలు దెబ్బతిన్నాయనీఅన్నారు.

ఈ ఉపన్యాసంలో శ్రీ డాంగే చైనాపేరు ఎత్తలేదుగాని భారతదేశానికి పొరుగుదేశం అని పేర్కొంన్నందువల్ల చైనాయే అని స్పష్టపరచుకొనబడింది.

శ్రీ డాంగే భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు కూడా కావున ఈ చైనా దండయాత్రవల్ల భారతదేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు పెరిగాయి. ప్రజలపైన బరువుభారాలు అధికంచేస్తున్నారని కూడా ఈ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ఈపరిస్థితిలో సామ్రాజ్యవాదులు లాభపడుతున్నట్లాయన ప్రస్తావించారు.

దేశ రక్షణోద్యమంలో కార్మికుల పాత్రనాయన అభినందించారు.

నిరాయుధీకరణ సంఘ సమావేశం

జనవరిలోగా జరిగే సూచనలు లేవట

న్యూయార్క్, నవం 1

18 రాజ్యాల నిరాయుధీకరణ సంఘం వచ్చే జనవరిలోగా సమావేశమయ్యే అవకాశమేమీలేదని నిన్న దౌత్యవర్గాలవారు అభిప్రాయం వెల్లడించారు.

జెనీవా నిరాయుధీకరణ సమావేశం గత వేసవిలో వాయిదా పడింది.

సైగాన్‌లో విప్లవం

సైగాన్, నవం 1

వీట్నాం దళం ఒకటి తిరుగుబాటు జరిపి జాతీయ పోలీసు కేంద్రాన్ని, రేడియోస్టేషన్‌నూ స్వాధీన పరుచుకుంది.

వీట్నాం అధ్యక్షుడు నోజిన్ డియం ప్రాసాదంపై దాడి వెడలడానికి అనువుగా ఇతర సైనిక దళాలు కూడ ఈ విప్లవ నాయకాదళ తో చేతులు కలుపుతాయని ఆశించ బడుతున్నది.

భారత కాలమానం ప్రకారం 2-30 లకు అకస్మాత్తుగా సైగాన్ పరిసరాల్లో శతఘ్ని కాల్పులు వినిపించాయి. అధ్యక్షుని ప్రాసాదం వద్ద దళాలన్నీ సమీకరించబడి ఎదురు దాడికి సిద్ధం చేయబడ్డాయి.

సైగాన్ నగర మధ్యంలో భారీ యెత్తున కాల్పులు జరుగుతున్నాయి. తరఘ్నిదళాలు కూడా ఈ విప్లవంలో ఉన్నట్లు శబ్దాలను బట్టి తెలుస్తున్నది.

ఈ విప్లవానికి రెండు నెలల నుండి అసంతృప్త వర్గాలు కూడి ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇటీవలగా నోజిన్ జియం వియత్నామ్‌లో బౌద్ధులను అణచివేస్తూ తీవ్ర అశాంతికి కారకుడవుతున్న విషయం ప్రపంచ మెరిగినదే.

బర్మాలో కొత్త భారత రాయబారి

న్యూఢిల్లీ, నవం 1

ప్రస్తుతం ఇటలీరాజధాని రోంలో భారతరాయబారిగా ఉంటున్న శ్రీ సుందరనారాయణ హస్కర్ మ బర్మాలో భారత రాయబారిగా నియమించారు. త్వరలోనే ఆయన ఈకొత్త పదవి స్వీకరిస్తారు.

వరంగల్ జిల్లాలో 16 గ్రామాలకు విద్యుత్తు సరఫరా

12న్నర లక్షల వ్యయంతో ఈయేడు పథకాల అమలు

వరంగల్లు, నవం 1

వరంగల్లు జిల్లాలో ఈ సంవత్సరం 12 లక్షల 54 వేల 450 రూపాయల వ్యయంతో 16 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాటవుతుందని అధికారికంగా ప్రకటించబడింది.

ప్రస్తుతం చేపట్టబడిన పథకాలనుసరించి విద్యుచ్ఛక్తిని పొందే గ్రామాలు ఇవి:

కాడికొండ, కొత్తపల్లి (రు. 168820), ఉనికిచర్ల (రు. 79800), సిద్దంకి (రు. 91110), తొగర్రి (రు. 48300), ధర్మారం (రు. 76150), కొండపర్తి, మిమ్మాపూర్ (రు. 166400), దామర్లపర్తి, అనారతంత్రం (రు. 195600), తొర్రూరు, ముచర్ల, మందూరు, చిన్నపల్లి, వెలికట్ల [రు. 331920], ద్వారకాపేట, మద్దూపూర్ [రు. 96350].

—....

నైజీరియా కార్మికమంత్రి రాక

న్యూఢిల్లీ, నవం 1

తొమ్మిదిదినాల పర్యటనపై నైజీరియా కార్మికమంత్రి జె.ఎం. జాన్సన్ నేడు ఇక్కడికి వచ్చాడు. నేడే ఆయన ఉపరాష్ట్రపతిని, హోంమంత్రిని, కార్మికమంత్రిని కలిశారు. విద్యాశాఖ ఉపమంత్రినికూడా కలుస్తాడు. 3వ తేదీన ఆయన రాష్ట్రపతితో చర్చలు జరుపుతాడు. ఆగ్రా, డెరాడూన్, భాక్రానంగల్, బొంబాయి నగరాన్నికూడా ఆయన సందర్శిస్తారు.

వెచ్చదనం కూర్చే రంగులు

హానోవర్, నవం 1

నవజీవితంలో రంగులు ముఖ్యమైన పాత్ర నిర్వర్తిస్తున్నాయి. మనిషిని ఉత్సాహపరచడానికి గాని, మందకొడిగా తయారు చెయ్యడానికి గాని రంగులు తోడ్పడగలవు. ఇళ్ళకు వెచ్చని రంగులు పెయింట్ చేయిస్తే వెచ్చదనం చేకూర్చుకోవడం కోసం పెట్టేఖర్చు తగ్గించుకోవచ్చని రుజువైనది. వయసుతోపాటు రంగుల అభిరుచికూడా మారుతుందని తేలింది.

"గోడలకు ప్రకాశవంతమైన రంగులు వేయించుకుంటే మీ ఉత్సాహం ఇనుమడిస్తుంది. అందుచేత ఇళ్ళలో రంగులు ఎక్కువగా వాడండి" అ ఈ మధ్య హానోవర్‌లో జరిగిన 10వ గృహిణులసంతలో వెస్టుజర్మనీ గృహస్థులకూ, గృహిణులకూ ఇచ్చిన సలహా. "చక్కని రంగులు-సౌఖ్యమయ జీవితం" అనే ప్రత్యేకమైన ఎగ్జిబిట్ మొత్తం 1800 చ.అ.ల మేర ఆక్రమించింది. వర్ణమన శాస్త్రజ్ఞులు కనిపెట్టిన అంశాలను నిత్యజీవితంలో అన్వయింపజేయడం ఈఎగ్జిబిట్ లక్ష్యం.

సుప్రసిద్ధవెస్టు జర్మనీ వర్ణమనో విజ్ఞాని ఎంజ్ అభిప్రాయం ప్రకారం రంగులు మానవులను కార్యోన్ముఖులు గానూ, కార్యవిముఖులు గానూ కూడా చెయ్యగలవు. ఎరుపు రంగు వెచ్చనిది. కార్యోన్ముఖులను చేసేది, బలమైనది. పసుపు రంగుకూడా వెచ్చనిదే. కాని అంతగా కార్యోన్ముఖులను చేయలేదు. నీలం చల్లనిది, మందకొడిగా చేసేది, చురుకైనది.

ఆశ్చర్యచకితులైన గృహిణులకు అనేక దృష్టాంతాలు చూపించారు. "వెలుతురు ఎక్కువగారాక చెమ్మగా ఉండే గదిగోడలకు పసుపురంగుగాని, నారింజరంగుగాని వేస్తే వాతావరణం మరింత వెచ్చగా మారుతుందని రుజువు చెయ్యబడింది" అన్నాడు ఫెర్ఎజ్. "అలాగే నీలంరంగు పెయింట్ చేసిన గదులలో మనుష్యులకు హాయిగా ఉండనిపించేటంత వెచ్చదనం చేకూర్చేందుకు 6 మొదలు 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఎక్కువగా సరఫరా చెయ్యవలసి ఉంటుందని కూడా రుజువైంది. అందుచేత వెచ్చని రంగుల వాడకం వల్ల వెచ్చదనం కోసంఅయ్యేఖర్చు తగ్గించుకోవచ్చు."

మనుష్యుల మనస్థితి మీద కూడా చాలావరకు రంగుల ప్రభావం కనిపిస్తూంది. బూడిదరంగు పెయింటు చేసిన కార్ఖానాలో బూడిదరంగు యంత్రం మీద పనిచేసే కార్మికుడు తేలిగ్గాఅలసిపోవడం మనస్సునిలుపలేక పోవడము జరుగుతుంది, వంటింటిలో నారింజ, పెంకురంగులు ఇల్లాలిని ఉత్సాహపరుస్తాయి.

గృహస్తు చదువుకునే గదిలో నేలమీద ఎర్రతివాచీవాడడంమంచిది. నరాలకు చురుకుదనం కలిగించే లక్షణం ఎరుపులోఉంది. ఆకుపచ్చ ఇందుకు విరుద్ధం. వైద్యుల ప్రతిశాలలకు ఆకుపచ్చరంగు వాడడం మంచిది.

విస్తృత పరీక్షలవల్ల వయస్సుతో పాటు రంగుల అభిరుచులు కూడా మారగలవని స్పష్టమైనది. పరీక్షితులలో 100కి 15 మంది ఏళ్ళపిల్లలకు నీలం అంటే ఇష్టం. 15 ఏళ్ళపిల్లలలో ఈసంఖ్య 100కి 45కి పెరిగింది. 5ఏళ్ళ పిల్లలల్లో 100కి 20 మంది తమకు ఎరుపురంగు ఇష్టం అన్నారు. 9 ఏళ్ళ పిల్లల్లో ఈ సంఖ్య 100కి 45కి పెరిగి తరువాతి వయస్సులో మళ్ళీ తగ్గుతున్నది. (యు.పి.ఐ.)

కమలా స్ట్రీరింగ్ సర్కస్

భారతదేశంలో సమర్థవంతమైన సర్కస్ సంస్థగా పేరెన్నికగని నిరవధిక కృషితో అధునాతన పరికరాలతో శాస్త్రీయ దృక్పథంతో విస్తరిస్తున్న కమలా స్ట్రీరింగ్ సర్కస్ నిన్నటినుండి నగరంలో అద్భుతాకర్షణగా ఉంది.

నిన్న సాయంత్రం ప్రత్యేకాహూతుల సమక్షంలో సర్కస్ ఒక వినోద కాలక్షేపంగానే కాక దృఢదీక్షకు గురితప్పని శిక్షణకు వీలైన క్రమశిక్షణ సంస్థగా వక్కాణిస్తూ రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో కమలా స్ట్రీరింగ్ సర్కస్ ప్రదర్శనలకు ప్రారంభోత్సవం జరిపారు. బ్రహ్మాండమైన డబుల్ డేరాలో "సర్కస్ ఎరీనా" ఏర్పాటైంది.

కమలా సర్కస్‌లో ప్రపంచపు నలుమూలలనుండి సమీకరించబడినఉత్తమ కళాకారులున్నారు. స్ట్రీరింగ్ టెపీజీ కళాకారులు ఈ సర్కస్ ప్రత్యేకత. వీరు ప్రదర్శించిన స్ట్రెపీజీఫీట్లు ఎన్ని సార్లు చూసినా నూతనత్వంతో సస్పెన్స్‌తో నిండి కనిపిస్తాయి. ఒక చిన్న పరిధిలో ఆలోచిస్తే ఈ టెపీజీ కళాకారులు కూడా అంతరిక్ష యాత్రికులే! వీరి స్వింగ్స్, సోమర్ సాల్టు, ట్విస్టులు ప్రజా కర్షణకు, వినోదానికి ఆటపట్టులు.

కమలా సర్కస్ కళాకారులు మొత్తం 350మంది ఉన్నారు. వారిలో సుకుమారమైన పసిపిల్లలు, అందాల తారలు, పహిల్వానులు, నర్తకీమణులు, సాహస వీరులు, మనుష్యుల కన్న చాకచక్యంతో ఫీట్లు నిర్వహించే జంతువులు ఎన్నో ఆకర్షణలు. ఈ సర్కస్‌లో చేసే తీగెఫీట్లు, సైకిల్ ఫీట్లు మరపురానివి. చింపాజీ కారు నడపడం, సైకిల్ తొక్కడం, రైలుకూడా నడపడం మరే సర్కస్‌లోనూ చూపించిన అంశాలుకావు. 350 మంది కళాకారులతోపాటు వివిధ సర్కస్ క్రీడలలో పాల్గొనే 300 జంతువులుకూడా సుశిక్షితమై పిల్లను ఈ సర్కస్‌లో ప్రదర్శించడానికి సిద్ధపరుపబడ్డాయి. బఫూన్ హాస్యం కూడా కళాత్మకంగా ఈ సర్కస్‌లో పొందుపరబడుతున్నది.

భారతీయ కళాకారులతోపాటు బెల్జియనులు, ఇంగ్లీషువారు, అమెరికనులు, చైనీయులు, జపాన్‌వారు, ఇటాలియనులు, రష్యన్ కాండోలు బహువిధాల ఫీట్లు చేస్తారు. చైనా రస్సీఫీట్లు, జపాన్ ప్లేటు ఫీట్లు ఎప్పటికప్పుడు నిత్య నూతనముగా రూపొందించబడుతున్నాయి.

మద్రాసునుండి హైదరాబాదు నగరానికి వచ్చిన ఈ కమలా స్ట్రీరింగ్ సర్కస్ ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో అబాలగోపాలానికీ అభినందింపదగిన ఆకర్షణ.

.....

బ్రిటన్‌లో అధ్యక్ష పద్ధతి పాలన ఛాయలు

లేబరునాయకుడు విల్సన్ విమర్శ

లండన్, నవంబరు 1

బ్రిటన్‌లో అధ్యక్షపద్ధతి పాలనకు సంఘటనలు దారితీస్తున్నట్లు లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డు విల్సన్ అన్నాడు.

బి. బి. సి. ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విల్సన్ కొన్నాళ్ళక్రితం కెనడా పార్లమెంటు వలనే బ్రిటిష్ పార్లమెంటు ఇప్పుడు తిప్పలు పడుతున్నదన్నాడు. ప్రభుత్వం కొంత మొండికెత్తడం, పార్లమెంటును కూడా లక్ష్యం చేయకపోవడం, ఏ సంఘటనలయినా జరిగితే పార్లమెంటుకు తెలుపకపోవడం ఇవన్నీ అధ్యక్షపద్ధతి పాలనకు దారితీస్తున్నట్లని విస్తున్నదని విల్సన్ అన్నాడు.

—....

వెండి, బంగారం వర్తకుల హర్తాలు

హైదరాబాదు, నవం 1

ఆంధ్రప్రదేశ్ బంగారం, వెండి, నగలు, వజ్రాల వర్తకులసంఘం 6 వ వార్షికోత్సవము మచిలీపట్నంలో అక్టోబరు 20 న జరిగినప్పుడు ఆమోదించబడిన తీర్మానంప్రకారం నేటి నుండి (నవంబరు 15 వ తేదీ వ

సెంట్రల్ రైల్వే

వాడి - షహాబాద్ డబ్లింగ్ (బ్రాడ్‌గేజ్)

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, "కన్‌స్ట్రక్షన్" సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు 16-12-1963 మధ్యాహ్నం 15-0 గం. వరకు ప్రత్యేక సీల్డు టెండర్లు కోరుచున్నారు:—

1) వాడి - షహాబాద్‌ల మధ్యన (875 3/4 నుండి 3694 మైళ్లు) కటింగ్ మరియు ఏర్పాటుకు త్రవ్వకం పని. బారో పిట్స్‌నుండి త్రవ్వకం పని అంచనా 270 లక్షల క్యూబ్ ఫుట్స్ కంట్రాక్టర్ల రాకపోకల ఖర్చులు, స్వంత వస్తువులు మరియు కటింగ్‌కు సుమారు 1 లక్ష క్యూబ్ ఫుట్స్ డిపాజిట్ చేయవలసిన పైకం రు 20,000 టెండర్ ఖరీదు రు. 2/- యీ పైకం వాపసు యివ్వబడదు.

2) వాడి మరియు షహాబాద్‌లమధ్యన కట్టల మార్గంలో త్రవ్వకం పని మరియు మైనర్ బ్రిడ్జిల నిర్మాణం. కట్టల మార్గమున బారోపిట్స్ నుండి త్రవ్వకం పనికి సుమారు 16 లక్షల క్యూబ్ ఫుట్స్ మరియు తాపీ/కాంక్రీట్ పనికి 1.61 లక్షల క్యూబ్ ఫుట్స్ డిపాజిట్ చేయవలసిన పైకం రు. 8,425/- టెండర్ ఖరీదు రు. 2/- యీ పైకం వాపసు యివ్వబడదు.

3) వాడి, షహాబాద్‌ల మధ్యన సుమారు 870.75 మైలువద్ద కార్గో బ్రిడ్జి వాటర్ మార్గమును =1920'-0" మేజర్ బ్రిడ్జి విస్తరించుట మరియు కట్ట మార్గమున త్రవ్వకం పని. అప్రోచీలలో త్రవ్వకం పనికి సుమారు 50,000 క్యూబ్ ఫుట్స్ మరియు తాపీ/కాంక్రీట్ పనికి 1.23 లక్షలు, డిపాజిట్ పైకం రు. 5,875 టెండర్ ఖరీదు రు. 2/- యీ పైకం వాపసు యివ్వబడదు.

టెండర్లు 16-12-63 సా॥ 15-15 గంటలకు తెరువబడును. టెండర్ ఫారములు, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) "సౌత్" సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి 13-12-1963 సాయంత్రం 16-0 గం. వరకు రు. 2/- నగదు లేక మనియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును.

సెంట్రల్ రైల్వే

విద్యుత్ శాఖ

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌వారు సీల్డు టెండర్లు కోరుచున్నారు. టెండర్లు 2-12-1963 మధ్యాహ్నం 1-0 గం. వరకు అందజేయవలెను. అట్టి వాటిని అదేరోజు సా॥ 3-0 గం, తెరువబడును.

వరుస సంఖ్య	వివరములు	టెండర్ నెం.	డిపాజిట్ పైకము
(1)	సికింద్రాబాద్ డివిజన్ సెంట్రల్ రైల్వేలోని పర్లీ వైద్యనాథ్ మరియు మడ్‌ఖేడ్ రైల్వే స్టేషన్‌లలో ప్లాట్‌ఫారంపైన కవరు, రిఫ్రెష్‌మెంట్ రూమ్, వాటర్ రూమ్ మొదలగు వాటితో స్టేషన్ బిల్డింగ్‌కు విద్యుత్ ఏర్పాట్లు.	SC/LT/10/SB/63	రు.187/-

టెండర్ డాక్యుమెంట్లు డివిజనల్ సూపరింటెండెంట్ కార్యాలయం (విద్యుత్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌నుండి 30-11-1963 మధ్యాహ్నం 1-0 గం. వరకు రు. 5/- (పోస్టల్ ఛార్జీలతోసహా) నగదు లేక మనీ ఆర్డరుద్వారా (వాపసు యివ్వబడదు) చెల్లించి పొందవచ్చును.

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు

రింగోజోన్

అయింట్‌మెంట్ లేక లోషన్

RINGOZONE

RINGWORM OINTMENT...LOTION

FOR RINGWORM ECZEMA ETC

జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

PSG

గ్రేడ్ I లేథ్స్

ప్రతి లేథ్‌ను D. G. S. & D. చే పరిశోధింపబడి, శ్రేష్ఠమైనదిగా నిశ్చయింపబడినది.

కచ్చితానికి, తొందరలు లేకుండా పని చేయడానికి గ్యారంటీ చేయబడినవి.



కేంద్రాలఎత్తు: 170 మి.మీ. & 210 మి.మీ కేంద్రాలకు మధ్యదూరము 750 మిమీ. 1,000 మిమీ & 1,500 మిమీ

పి.ఎన్. జి. ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్

పీలమేడు పోస్టు, కోయంబత్తూరు-4.

సహకార సప్తాహం:

భారతదేశంలో సహకారోద్యమం ప్రగతి

(భారత దేశంలో సహకారోద్యమం కొలది నెలల్లో షష్టిపూర్తి చేసుకుంటుంది. దేశ ఆర్థిక పురోభివృద్ధిలో ఆ ఉద్యమానికి లభించిన ప్రాముఖ్యము దృష్ట్యానూ, షష్టిపూర్తి చేసుకుంటున్నందునా, ఆ ఉద్యమం యింతవరకూ సాధించిన ప్రగతిని సమీక్షించడము ఈవ్యాసం లక్ష్యం- సం॥)

తొలి సహకార చట్టం అప్పటి మద్రాసు ప్రభుత్వపుఉద్యోగి సర్ ఫ్రెడరిక్ నికొల్సన్ చేసిన సిఫార్సు ఫలితముగా రూపొంది ఆమోదించబడింది. మద్రాసు రాష్ట్రములో భూమి తనఖా బ్యాంకు స్థాపన సాధాసాధ్యాలను గురించి నివేదిక సమర్పించవలసిందిగా ఆ రాష్ట్రప్రభుత్వం ఆయన్ను కోరింది. ఆయన తయారుచేసిన చరిత్రాత్మకమైన నివేదికలో, రాయ్ ఫైసన్ సూచించిన పద్ధతిలో సహకారసంఘాలను నెలకొల్పాలని సిఫార్సు చేశారు. ఫలితంగా 1904లో సహకార సంఘాల చట్టం అమలులోకి వచ్చింది.

తర్వాత 8 సంవత్సరాలలో ఈ ఉద్యమం కొంత ముందడుగు వేసినా, సహకారసంఘాలకు ఆర్థిక సహాయంలో హెచ్చుభాగం ప్రభుత్వం నుంచి రావల్సిన ముఖ్యలోపం అలాగే వుండిపోయింది. 1912లో 8177 సహకార సంఘాలుండేవి. వాటి సభ్యులమొత్తం సంఖ్య 4 లక్షలు.నిర్వహణవ్యయం రు. 336 లక్షలు. తొలిచట్టంఅమలు ఫలితముగా వెలికివచ్చినలోపాలను సవరించడానికి 1912 లో సహకార సంఘాల చట్టం పేరుతో ఒక చట్టాన్ని అమలు పరిచారు. ఆ చట్టంలో పరపతికేగాక యితర సహకార సంఘాలను నెలకొల్పడానికి అవకాశం కల్పించారు. ఈ ఉద్యమం హెచ్చుగా అధికారుల యాజమాన్యం, నిర్వహణలలోఉన్నా, ప్రజాసేవాసక్తిగల అనధికార నాయకులు పెక్కురను ఈ ఉద్యమం ఆకర్షించింది. లాలూభాయ్ శ్యామల్‌దాస్, గోపాలకృష్ణ డియోరాల్, నామ్‌దాస్ పంతులు, విఠల్‌దాస్ థాకర్సీ, జి. కె. గోఖేల్ ప్రభృతులు వారిలో ముఖ్యులు. ఆ చట్టంక్రింద ఆ మ లు లోకి వచ్చిన వెంటనే ఉద్యమ ప్రగతిని భారతప్రభుత్వం నెలకొల్పిన మెక్‌లాగన్ సంఘం సమీక్షించింది.

సహకారోద్యమ విస్తరణ కంటె, దానిని సుసంఘటిత పరచడానికి యెక్కువ ప్రాధాన్యం యివ్వాలనీ, సహకార సంఘాల లెక్కలను గట్టిగా తనిఖీచేయాలనీ ఆ సంఘం సిఫార్సు చేసింది.

1919లో వచ్చిన గవర్నమెంటు ఆఫ్ ఇండియా చట్టం ఫలితంగా సహకార ఉద్యమ బాధ్యత రాష్ట్రాలకు అప్పగించడం జరిగింది. ఇది సహకార రంగంలో మరొక మైలురాయి. రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారమయినా కేంద్రప్రభుత్వం ఈఉద్యమ నిర్వహణపట్ల ఆసక్తి చూపుతున్నది. ఈ వికేంద్రీకరణ, తొలి ప్రపంచ యుద్ధం తర్వాత సంభవించిన ఆర్థిక ముమ్మరం ఈ ఉద్యమ వ్యాప్తికి విశేషంగా తోడ్పడ్డాయి. 1921 నాటికి దాదాపుగా అనేక రాష్ట్రాలలో రాష్ట్ర సహకార సంఘాలు ఏర్పడ్డాయి. వ్యవసాయ విషయాల పరిశీలనకు 1925లో నెలకొల్పిన లాయర్ కమిషన్ వ్యవసాయోత్పత్తులకు సహకార వ్యవస్థ ఏ విధముగా ఉపయోగపడేదీ వివరిస్తూ సమగ్రమైన సిఫార్సులు చేసింది. సహకార వ్యవస్థ విఫలమయితే, గ్రామ ప్రజల ఆశలు అడియాసలవుతాయని ఆ నివేదికలో పేర్కొనడం జరిగింది.

ఆర్థిక మాంద్యం, అటుతర్వాత 1930లో యేర్పడిన ఆర్థిక మాంద్యం ఈ ఉద్యమంపై గట్టిదెబ్బతీసింది. 1937-38 నాటికి, ఈ సంఘాలు ఇచ్చిన ఋణాలలో నూటికి 69 వంతులు కాలదోషం పట్టాయి. సహకార సంఘాలలో సగం వంతు రద్దు అయాయి. పరిస్థితిని అదుపులో పెట్టడానికి తీవ్రచర్య లవసరమయినాయి పరిస్థితిని సమీక్షించడానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సంఘాలను నెలకొల్పి సహకారోద్యమాన్ని సుస్థిరం చేయడానికి అవి చేసిన సిఫార్సులను అమలు జరిపాయి.

1945లో సహకార ప్లానింగ్ సంఘాన్ని నెలకొల్పడంతో ఈ ఉద్యమ చరిత్రలో రెండవ మైలురాయి నెలకొల్పబడింది. ప్రాథమిక సహకార సంఘాలను బహుళార్థ సాధక సంఘాలుగా మార్చాలనీ, సువ్యవస్థీకృతమైన సంఘాల పరిధిలోకి 50 వంతు గ్రామాలనూ, నూటికి 80 మంది గ్రామీణులనూ తీసుకు రావాలనీ ఆ సంఘం సిఫార్సు చేసింది. సహకార సంఘాలకు రిజర్వు బ్యాంకు హెచ్చు ఆర్థికసహాయం చేయాలని కూడా ఆ సంఘం సిఫార్సు చేసింది 1947లో 1,32,000 సహకార సంఘాలు చేరములో పనిచేస్తున్నాయి. వాటిలోని సభ్యుల సంఖ్య 91 లక్షలు- నిర్వహణ వ్యయం మొత్తం రు. 156 కోట్లు.

1947 జాతీయప్రభుత్వం ఏర్పడింది సహకారోద్యమ వ్యాప్తికి యిది చేయూతనిచ్చింది. దేశంలోని గ్రామీణ పరపతి వ్యవస్థను సర్వేచేయడానికి రిజర్వుబ్యాంకు ఒకసంఘాన్ని నెలకొల్పింది. 1954 లో ఆ సంఘం సమర్పించిన నివేదికలో ఈ విధంగావుంది: "సహకారోద్యమం విఫలమైపోయింది. కాని ఆ ఉద్యమం సఫలమైతీరాలి. రైతులు తెచ్చుకుంటున్న మొత్తము ఋణాలలో నూటికి 3 వంతులు మాత్రమే సహకార సంఘాలనుంచి లభిస్తున్నాయి. గ్రామ పరపతి విషయములో ఈ సంఘం ఒక సమగ్రమైన పథకాన్ని సిఫార్సుచేసింది. ఈ పథకంలోని ముఖ్యాంశాలు: 1. సహకార సంఘాలలో అన్ని స్థాయిలలోనూ ప్రభుత్వ భాగస్వామ్యంవుండాలి. 2. పరపతి, మార్కెటింగు, ప్రాసెసింగులవంటి యితర అమలుబాధ ఆర్థిక కార్యకలాపాలమధ్య సంపూర్ణ సమన్వయం వుండాలి. 3. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను అభివృద్ధిచేయాలి. 4. దేశవ్యాప్తంగా గిడ్డంగి సంస్థలను నెలకొల్పాలి. 5. అన్నిస్థాయిలలోనూ సహకార సిబ్బందికి శిక్షణ సౌకర్యాలు కల్పించాలి. ఆసంఘం సిఫార్సుమేరకు స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా నెలకొల్పబడింది. ఆ బ్యాంకు తాలూకు 400 బ్రాంచి కార్యాలయాలు సహకార సంఘాలకు ముఖ్యంగా పరపతి, మార్కెటింగు ప్రాసెసింగులకు సంబంధించిన సంఘాల అవసరాలను అవితీరుస్తున్నాయి.

రూ 10 కోట్ల మొత్తంతో జాతీయ వ్యవసాయ పరపతి (దీర్ఘ కాలికఅప్పుల) నిధి 1956 లో ఏర్పాటుచేయబడింది. 1961 మార్చి నెలాఖరునాటికి ఆ నిధి రూ 50 కోట్లయింది. సహకార పరపతి సంస్థల వాటాధనానికీ, విరాళమివ్వటానికి రాష్ట్ర సహకార బ్యాంకులకు మధ్యకాలిక వ్యవపాయ ఋణాలివ్వడానికి, కేంద్ర భూమి తనఖాబ్యాంకులకు దీర్ఘకాలిక అప్పులివ్వడానికీ, కేంద్ర భూమితనఖా బ్యాంకుల డిబెంచర్లను ఖరీదుచేయడానికిగానూ రాష్ట్ర ప్రభుత్వాలకు దీర్ఘకాలిక ఋణాలిచ్చేందుకు యీ నిధి వినియోగించబడుతుంది.

వ్యవసాయోత్పత్తి (అభివృద్ధి: గిడ్డంగిసంస్థ చట్టం 1956 లో అమలులోకి రావడంతో, జాతీయసహకారాభివృద్ధి, గిడ్డంగి మండలి 1956 లో ఏర్పాటుచేయబడింది. స్థూలముగాసహకార కార్యకలాపాలను పెంపొందించడము, ముఖ్యంగా, గిడ్డంగి, ప్రాసెసింగు, మార్కెటింగు సౌకర్యాలను విస్తృతపరచడం ఈ మండలి ఉద్దేశాలు

పంచవర్ష ప్రణాళికలలో సహకార రంగం

భారతదేశంలో ప్రణాళికాయుగం ప్రారంభం కావడంతో, సహకారోద్యమంలో నూతనఘట్టం ఆరంభమయింది. ఈ కాలంలో భౌతిక విజయాలకంటే గణనీయమైన అంశము వరుసగా పంచవర్ష ప్రణాళికలలో సహకారరంగానికి యితోధిక ప్రాముఖ్యమిస్తూ వుండడం.

వ్యక్తిపరంగా వుంటూవున్న ఆర్థిక వ్యవస్థను సహకారోద్యమంద్వారా సమాజపరం చేయాలని ప్రథమ పంచవర్ష ప్రణాళిక నిర్దేశించింది.

గ్రామీణ పరపతి సర్వేసంఘంచేసిన ముఖ్యమైన సిఫార్సులు ఆధారముగా ఒక సమగ్రమైన సహకారాభివృద్ధి కార్యక్రమాన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద రూపొందించారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పథకములో భాగముగా సహకారరంగాన్ని రూపొందించడం జాతీయవిధానం ప్రధానోద్దేశాలలో ఒకటి శాఖాలని ద్వితీయప్రణాళికలో పేర్కొన్నారు. తృతీయ ప్రణాళిక ఆఖరునాటికి గ్రామీణ కుటుంబాలన్నీ సహకార రంగాన్ని అభివృద్ధిచేయాలని 1958 నవంబరులో జాతీయాభివృద్ధి సమితి తీర్మానించింది సహకారరంగానికి సంబంధించిన ఈ సమితి తీర్మానాలను తృతీయ ప్రణాళిక లక్ష్యాలుగా స్వీకరించారు.

సహకార రంగానికి తృతీయప్రణాళిక క్రింది లక్ష్యాలను నిర్దేశించింది.

ప్రాథమిక గ్రామ సహకారసంఘాలు సేవా సహకారసంఘాలు 2 30 లక్షలు, సభ్యత్వ -370 లక్షలు: ఈ ఉద్యమంవల్ల లాభము పొందవలసిన రైతులు నూటికి 60 వంతులు; మంజూరు చేయవలసిన స్వల్పకాలిక మధ్యకాలిక అప్పులు-రూ 530 కోట్లు. అదనముగా మరో 173 ప్రాథమిక భూమి తనఖాబ్యాంకులను స్థాపించాలని కూడా ప్రణాళిక నిర్దేశిస్తోంది. సహకార ప్రాసెసింగు సౌకర్యాలను అభివృద్ధిచేయాలనికూడా ప్రణాళిక నిర్దేశించింది. క్రిందపేర్కొన్న విధంగా అదనపు యూనిట్లను ఏర్పాటుచేయాలని అందులో పేర్కొన్నారు.

చక్కెరఫ్యాక్టరీలు- 26: పత్తిగింజలు తీసి, జేళ్లుకట్టే యూనిట్లు-79, బియ్యంమిల్లులూ, పొట్టుతీసేయంత్రాలు - 342; గానుగలు - 82. పళ్ళను డబ్బాలలో నిలవచేసే సంస్థలు- 61; జనపనారను జేళ్ళుకట్టేయూనిట్లు 29; వేరుశనగపప్పు తీసే యూనిట్లు - 19; ఇతర రకాలు - 68. సహకార వ్యవసాయ కార్యక్రమాన్ని కూడా మరింత తీవ్రంగా అమలుజరపాలని ప్రణాళిక నిర్దేశించింది.

వివిధ రకాల సహకార సంఘాలు యిప్పుడు ఏర్పడుతున్నాయి. అయితే యింకా పరపతి సంఘాలదే వాటిలో అగ్రస్థానం. 1950 - 51 లో దేశములో వివిధరకాల సహకారసంఘాలు 1 81 లక్షలూ. 1955-56 లో 2 40 లక్షలూ వుండగా 1960 - 61 లో వాటి సంఖ్య 3 32 లక్షలకు పెరిగింది. అదేకాలంలో ప్రాథమిక సహకార సంఘాలు సభ్యత్వం రెట్టింపును మించింది. 1950 - 51 లో వాటి సభ్యత్వం 137 లక్షలు వుండేది. 1960 - 61 నాటికి వాటిలో సభ్యుల సంఖ్య 342 లక్షలకు పెరిగింది. అదేకాలంలో వాటాధనం రూ॥ 45 కోట్లనుంచి రూ॥ 221 కోట్లకూ, నిర్వహణ మూలధనం రూ॥ 276 కోట్లనుంచి రూ॥ 1,312 కోట్లకూ హెచ్చింది. 1960 - 61 లో వున్న వివిధ రకాల 3 32,488 సహకార సంఘాలలో దాదాపు మూడింట రెండు వంతులు అంటే 2,22,433 సంఘాలు పరపతి సహకార సంఘాలే. మార్కెటింగు, ప్రాసెసింగు సహకార సంఘాల సంఖ్య దాదాపు 12 వేలు; వాడకందార్ల సహకార సంఘాల సంఖ్య 7,133. 1960 - 61 లో సహకార పరపతి సంఘాల నిర్వహణ మూలధనం రూ॥ 880 కోట్లు; మార్కెటింగు ప్రాసెసింగు సహకార సంఘాల నిర్వహణ మూలధనం రూ॥ 133 కోట్లు.

1962 అంతానికి క్రమపద్ధతి మార్కెట్ల పద్ధతి ఒక్కదానిలోనూ సహకార మార్కెటింగ్ సంఘాలు యేర్పాటైనాయి. ఈ సహకార మార్కెటింగ్ సంఘాలతో సహకార ప్రాసెసింగ్ సంఘాలు గూడా, ముఖ్యముగా పంచదార ఫ్యాక్టరీలు, గొప్పగా అభివృద్ధి చెందాయి. ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంలో, పంచదార పరిశ్రమకు 16 4 లక్షల టన్నుల పంచదారను, ఉత్పత్తిచేసేశక్తిఉండగా దాని లో 0.18 లక్షల టన్నుల పంచదార సహకారవిభాగంలోఉత్పత్తి అయింది. ఇంతవరకూ 57 సహకార పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు మంజూరుచేశారు. వాటిలో 41ఫ్యాక్టరీలలో 1962 - 63 లో పంచదార ఉత్పత్తి జరుగుతున్నది.

ఒక్కొక్కదానిలో 10 సహకార వ్యవసాయసంఘాలు వుండేట్లుగా 318 నమూనా ప్రాజెక్టులను యేర్పాటు చేయటానికి తృతీయ పంచవర్షప్రణాళికలో అవకాశంకల్పించారు సహకార వ్యవసాయంవల్ల కలిగే లాభాలను ప్రదర్శించటమే ఈప్రాజెక్టుల లక్ష్యం. 1963 మే నెలాఖరువరకు 964 సహకార వ్యవసాయ సంఘాలు యేర్పాటైనాయి. వీటి సభ్యత్వం సుమారు 20,000 వుంది. 1,08,274 ఎకరాల భూమి ఈసంఘాలక్రింద వుంది. 1963 మే నెలాఖరువరకు, నమూనాప్రాజెక్టు ప్రాంతాలలోగాకుండా యితరత్రా, 936 సహకార వ్యవసాయ సంఘాలు యేర్పాటైనాయి. వీటిలో 19,363 మంది సభ్యులున్నారు; వీటి క్రింద 1,21 336 యకరాల భూమి వుంది.

వినియోగదారుల సహకార సంఘాలు

వినియోగదారుల సహకార సంఘాలను యేర్పాటు చేయటానికి కేంద్రప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేసింది. వినియోగదారి వస్తువులను ధర్మంగా పంచటం, సరసమైన ధరలకు అవి లభించేట్లు చేయటం - యీ రెండే ఈ పథకం లక్ష్యాలు. జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో ప్రవేశపెట్టిన ఈ పథకం క్రింద, జూన్ నెలాఖరువరకూ 94 హోల్ సేల్ స్టోర్సులు, 1,848 ప్రైమరీ స్టోర్సులు యేర్పాటయినాయి. మొత్తం 200 హోల్ సేల్ స్టోర్సులను, 4000 ప్రైమరీ స్టోర్సులను యేర్పాటు చేయటానికి ఈ కార్యక్రమం తయారు చేయబడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతానికి ఈ స్టోర్సులన్నియేర్పాటుకాగలవనిఆశిస్తున్నారు

1961 - 62 సంవత్సరాంతానికి దేశంలో కట్టడాలు నిర్మించే కృషిని నిర్వహించే కార్మిక సహకారసంఘాలు మొత్తం 2,872 పనిచేస్తున్నాయి. వీటిలో 2 లక్షల మందికి పైగా సభ్యులున్నారు; సుమారు రూ॥ 47 లక్షలు వీటికి వాటాధనం వుంది. సుమారు రూ॥ 5 కోట్లు విలువచేసే పనులను ఈ సహకార సంఘాలు నిర్వహించాయి.

శిక్షణ

ఈ ఉద్యమం సఫలీకృతం కావటం అన్నది ఈ సహకార సంఘాలకు సమర్థతతో నిర్వహించటం మీద ఆధారపడి వుంటుంది. ఈ సహకార సంఘాలను సమర్థతతో నిర్వహించటానికి. వీటి నిర్వాహకులకూ సభ్యులకూ సిబ్బందికీ తగిన విజ్ఞానం, శక్తి సామర్థ్యాలు వుండటం అవసరం. భారత ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు సమష్టిగా 1953లో యేర్పాటు చేసిన సహకార శిక్షణకు సంబంధించిన జనరల్ కమిటీ, సహకారశాఖలు, సంస్థలకు చెందిన సిబ్బందికి వివిధ స్థాయిలలో శిక్షణ యిచ్చే కార్యకలాపాలను యింతవరకూ నిర్వహిస్తుండేది. అయితే క్రిందటేడు జులై నెలలో ఈ బాధ్యతను జాతీయ సహకార సంఘం యేర్పాటు చేసిన సహకార శిక్షణకు సంబంధించినది సంఘానికి బదిలీ చేశారు. ఈ బాధ్యతను నిర్వహించటమే గాకుండా ఈ సంఘం సహకారానికి సంబంధించిన విషయాలను పరించటానికీ, వాటిలో పరిశోధనలు జరపటానికీ కేంద్ర సంస్థ నొకదాన్ని నడుపుతుంది. ఇంతేగాకుండా సహకారానికి సంబంధించిన విషయాలలో పరిశోధలనూ, శిక్షణనూ, అభివృద్ధి పరచటానికి తీసుకోవలసిన చర్యలను గురించి భారత ప్రభుత్వానికి ఈ సంఘం సిఫారసు చేస్తుంది. శిక్షణకు సంబంధించిన పథకాలకు ప్రభుత్వము ఆర్థిక సహాయము అందిస్తుంది. క్రిందటేడు ఆఖరు వరకూ దేశంలో వివిధ కేంద్రాలలో అన్ని వర్గాలకు చెందినవారు, 40,000 మందికి పైగా శిక్షణ పొందారు. సహకార శిక్షణ, విద్య పథకాల క్రింద 1961-62లో కేంద్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేసింది. ఈ ఉద్యమాన్ని అధికార సంబంధమైంది కాకుండా, పూర్తిగా అనధికారమైదిగా చేయటానికే ఈ కృషంతా జరుగుతున్నది.

అయితే ఈ ఉద్యమ లక్ష్యసాధనకు యింకా ఎంతో కృషి జరగవలసి వున్నది. ఈ సహకారోద్యమ రంగములో యింతవరకూ సాధించిన విషయాలు కొట్టొచ్చినట్లు ఆకర్షణీయముగా కనిపించక పోయినా, మన స్సుకు సంతృప్తి కలిగేంతగా చాలా విషయాలను దీనిలో సాధించటము జరిగింది. ప్రజల కొరకుపాటుపడుతూ, ప్రజలతో కలిసివుంటూ అయితే ఆ ప్రజలకన్న అధికంగా తెలివితేటలు, పట్టుదల, ఓర్పు. శక్తి సామర్థ్యాలు కలిగి వున్నందున వారికి మించినవారుగా ఉన్న వారిపైనే భారత దేశంలో ఈ సహకారోద్యమం భవిష్యత్తు ఆధారపడి వుందని, సర్ ఫ్రెడరిక్ నెల్సన్ 1895లో "భారతదేశంలో సహకారోద్యమం"అన్న గ్రంథంలోవ్రాశాడు.

సహకారం ద్వారా దేశంలో ఆర్థికాభివృద్ధిని కలిగించటానికి సాంఘిక న్యాయాన్ని యేర్పరచటానికీ దీక్షబూనే అట్టి వ్యక్తులను సృష్టించటములో సహాయ పడటమే సమాజాభివృద్ధి ఉద్యమం లక్ష్యం.

(చివర పేజి చూడుడు)

4వ సంయుక్త వారం

ఫిలిమ్స్ అండ్ టెలివిషన్ (62)

ఉస్తాదోంకే ఉస్తాద్

(ఆట ముగింపును బయలుపరచకండి)

తా॥ అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, షకీల, జానీవాకర్, హెలెన్, అన్వర్, షకీలాబాను, షేక్‌ముక్తార్.

దర్శకత్వం: బ్రిజ్. సంగీతం: రవి.

ప్యాలెస్ అలంకార్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు సింధ్-లాతూర్ -మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

4వ సంయుక్త వారం

ప్రేక్షకులచే థియేటర్లు క్రిక్కిరిసిపోవుచున్నవి. శ్రావ్యమైన పాటలు ప్రతివారిని తన్మయులజేసుచున్నవి.

హెచ్. ఎస్. రావల్స్:

మేరె మహబూబ్

(ఈస్టుమన్ కలర్)

సంగీతం: నౌషాద్. పాటలు: షకీల్.

తా: అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, సాధన, నిమ్మి, జానీవాకర్,

దిల్‌షాద్ మినర్వా

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

దిల్‌షాద్‌లో మాతమే స్త్రీలకు ప్రత్యేక స్థలంలేదు.

దిల్‌షాద్‌లో ఉ॥ 10 నుండి సా॥ 4 గం. వరకు అడ్వాన్సు బుకింగ్,

మినర్వాలో ఆటల సమయమున అడ్వాన్సు బుకింగ్.

సాదియా రమేష్

బొరంగాబాద్ నిజామాబాద్

—దిల్‌షాద్ విడుదల.

12వ సంయుక్త వారం!

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి:

లక్షాధికారి

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి.

సాగర్ ప్యారడైజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00. 9-30.

మరియు లక్ష్మి-వరంగల్ మోహన్-నిజామాబాద్

—వాణి విడుదల.

32వ.....వారం.....!

రీగల్ 2, 6, మరియు 9-45

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

32వ వారం: రాజరాజేశ్వర్—వరంగల్

5వ వారం: నాగేశ్వర్—కొత్తగూడెం

4వ వారం: థారత్—కరీంనగర్

3వ వారం: శ్రీకృష్ణా—సూర్యాపేట

2వ వారం: సిటిటాకీస్—రాయ్‌చూర్

—భ్రమియా విడుదల.

22వ వారం!

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ వారి

పండిపోటు

ప్రభాత్ సెలెక్టు

హైదరాబాద్ బొలారం

ఆటలు: 2-45, 6-00, 9-30.

9వ విజయవంతమైన వారం

గోకుల్ ప్రొడక్షన్స్:

శ్రీ తిరుపతమ్మ కథ

రాహత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

2వ వారం తీరందాజ్ (కరీంనగర్) జి.ఆర్. టాకీస్ (హన్మకొండ) ప్రభాత్ (నిజామాబాద్)

తదుపరి మార్పు: వెంకటలక్ష్మి - ఖమ్మంమెట్టు

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

బ్రహ్మాండమైన సెట్టింగులు, అసాధారణమైన ఉద్రిక్త పోరాటాలు, మనోరంజకమైన శృంగార ఘట్టాలు, కడుపుబ్బ నవ్వించే హాస్య సన్నివేశాలు, మాయలూ మర్మాలూ సమ్మోహనకర నృత్యాలతో ఈ యేడాది ఇట్టి వినోదచిత్రం రాలేదని ప్రశంసలందుకుంటున్న జానపద మణిపూస....

విఠల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

తా: కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, సత్యనారాయణ, లంకాసత్యం, ముక్కామల, రాజశ్రీ, బృందావనం.

నిర్మాత మరియు దర్శకుడు: బి. విఠలాచార్య. సంగీతం: కోదండపాణి.

అశోక్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాదు

నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30.

ప్రేక్షకులకు గమనిక:

రాజేశ్వర్ టాకీసులో మాత్రమే మార్చబడిన ప్రవేశపురేట్లు: 0-50, 0-80, 1-20, 1-60, 2-35, 3-0.

తదుపరి మార్పు: లక్ష్మి-వరంగల్. పూర్ణా విడుదల.

విజయోత్సవంలో పాల్గొన్న అభిమానులకు
మా అభినందనలు!

కమల సర్కస్



ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ - హైద్రాబాద్-ఆం.ప్ర.

ప్రతిరోజు 3 ఆటలు: సా॥ 3-00, 6-00, 9-00
ఆదివారం అదనంగా ఉదయం 10 గంటలకు ప్రదర్శన!
ప్రవేశ రుసుము : బాక్స్‌సీట్ : రు. 5-00, స్పెషల్ తరగతి : రు. 3-50
మొదటితరగతి : రు. 2-80, రెండవ తరగతి : రు. 1-50
గ్యాలరీ :-0-84 న. పై.

గ్వాలరీ మినహా మిగతా అన్ని తరగతులకు
ఉదయం: 9-00 నుండి 12-00 గం. వరకు అడ్వాన్సు బుకింగ్

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్

దుష్టపాత్రలలో
రాణించిన రంగారావు
మరల కీచకుని
పాత్రలోమరోసారి
ఆంధ్ర ప్రేక్షకులచే
శభాష్ అనిపించుకున్న

రాజ్యం పిక్చర్స్...
నర్తనశాల
మహాభారతంలోని విరాటపర్వం

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి

తనుపెంచి పెద్దచేసిన కొడుకు కన్నతండ్రి (తన చెల్లెలి భర్త) మరణించాడని తెలిసి చెల్లెలిని ఊరడిస్తున్న పెంచిన తల్లి. పెంచిన తల్లిగా భానుమతి, ఆమె చెల్లెలుగా జానకి అసమాన నటన ప్రదర్శించిన చిత్రం.

శ్రీ కృష్ణసాయి ఫిలిమ్స్ వారి:

పెంచిన ప్రేమ

(తెలుగు)



నిర్మాత: యర్రా అప్పారావు. దర్శకత్వం: కృష్ణన్ పంజు.

తా: భానుమతి, ఎస్. వి. రంగారావు, జానకి, హార్ నాథ్.

కమల్ హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్

నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30.

—శ్రీ ఫిలిమ్స్ విడుదల.



హైదరాబాద్-ఎ

ఆదివారం నవంబరు 3

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము (విజయవాడ నుండిరిలే) 7-45 వి. ఆర్. అధవాలే: తుమ్రీ, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గీతాలు: బృందగానం: 8-30 సుబద్ధ సంగీత్, రంగారావ్ కాదంబరి, 8-45 పిల్లలకు పాటలు 9-00 వాతావరణ సూచన, బచ్చోంకేలియే 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రాదేశిక్ సుగం సంగీత్: 2-10 ఉ-వా, 2-20 బాల విహోదం పిల్లల కార్యక్రమం, 3-00 ప్రసార సమాప్తి.

3-30 రేడియో సంగీత సమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే) 5-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 నగరవాణి 7-00 తె-వా 7-15 మెహెఫిల్-ఇ-షేర్: సీయకవిత [ఉర్దూ]. 7-30 హైదరాబాద్ బి వలె, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-45 హిందీ ప్రసంగం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ బి వలె, 10-30ఆం-వా, 1-35 హైదరాబాద్ బి వలె, 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

వెసర్ కల్యసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కవిషన్ ఏజంటు
నెం. 41412 (42262)

హైదరాబాద్, నవంబరు 1

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలాకులుబియ్యం	62-00 64-00
గుజ్జలు	65-00 67-00
19 నెంబర్లు	60-00 64-00
దొడ్డుబియ్యం	56-00 58--00
బసంగి	57-00 60-00
నానకరాములు	59-00 62-00
బంగారు తీగెలు	75-00 76-00
గొట్టెబియ్యం	50-00 55-00
24 నెంబర్లు	72-00 75-00
ఎస్.కె.కె. బియ్యం	70-00 72-00
కొత్తసాంబర్లు	69-00 80-00
పాతసాంబర్లు	69-00 80-00
కుసుమబియ్యం	63-00 65-00
పచ్చజొన్నలు	30-00 32.50
చట్టిజొన్నలు	30-00 37-00
తెల్లజొన్నలు	40-00 47-00
పసుపు	155-00 175-00
కందులుపెద్దవి	62-00 70-00
కందులుచిన్నవి	55-00 61-00
మినుములు	59-50 63-00
సెనగలు	48-00 52-00
పెసలు	48-00 49 00
ఉలవలు	28-00 30-00
బెల్లం	100-00 110-00
మిరపకాయలు	180-00 275-00
చింతపండు	40-00 65-00
వుల్లిగడ్డ	25-00 34-00
యెల్లిగడ్డ	80-00 95-00
తెల్లనువ్వులు	88 00 110-00
ఆముదాలు	55-00 59-00
ధనియాలు	60-00 75-00
కుసుమలు	44-00 49-00
ఇలాతిపల్కు పెద్దది	95-00 115-00
ఇలాతిపల్కు సం॥1కి	60-00 72-00
బన్సిగోధుమలు	51-00 65-00
శర్‌బతిగో	51-00 58-00
కందిపప్పు పెద్దది	90-00 94-00
కందిపప్పు చిన్నది	80-00 85-00
సెనగపప్పు	56-00 62-00
మినుపపప్పు	81-00 83-00
పెసరపప్పు	60-00 66-00
పల్కు నూనె 10కిలో	17-00
కల్నిపిండి	25-00
ప్రత్తిగింజలు	35-00 36-00

(మూడవపేజీ తరువాయి)

సందేశాలు

ప్రధాని శ్రీనెహ్రూ

"భారతదేశంలోసహకారోద్యమం, దాని మార్గంలో పెక్కు చిక్కులున్నప్పటికీ, నిజమైన అభివృద్ధిని సాధిస్తున్నది. ఇది నాకు హర్షదాయకము ఏలన నాదృష్టిలో, సహకార పద్ధతి ఆదర్శంగానూ, ఆచరణ సాధ్యమైన ఆశయంగానూ రెండువిధాలా కూడా మహావాంఛనీయ మైనది. సంపాదనా శాలియయిన మన సంఘంలో కొన్ని సుగుణాలు వున్నవి. కాని దానిలో అనేకమైన లోపాలు కూడా వున్నవి. అది సంఘంలో అపమార్గాలను ప్రోత్సహిస్తుంది. దానికాలం అయిపోయింది. సహకార పద్ధతి యీ కాలావసరాలకు యెక్కువ అనుగుణమై, వర్గాలమధ్య, వ్యక్తులమధ్య,జాతులమధ్య పట్టుదలలు తగ్గించుటకూ, న్యాయతరమైన పంపిణీజరుగుటకూ కూడ మార్గగామి కాగలదు-

"సహకార పద్ధతి ప్రజా ప్రభుత్వ నిర్మాణానికయి చిరకాలం కిందటనే మనం దీక్ష వహించాము. ఆ ఆశయ సిద్ధికై మనఃకృపి సల్పాలి ఇందుకుకేవ ఆ ఆదర్శాన్ని ఆ మోదిస్తే చాలదు, ఆ ఆదర్శాన్ని ఆచరణ యోగ్యమైన విషయముగా మార్చడానికి యత్నించాలి. సహకారోద్యమ సాఫల్యానికి, నేడు మనం జీవించే సంపాదనా శాలియైన సంఘంలోని మనుష్యులకంటె కొంత ఉన్నత ప్రమాణం గలవారు అవసరం.

శ్రీ వి. టి. కృష్ణమాచారి

"సహకారోద్యమానికీ, పంచవర్ష ప్రణాళికలలో చేర్చిన సాంఘిక, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకీమధ్య సన్నిహిత సంబంధంవుంది. ఈ కార్యక్రమాల ఆచరణలో సాధ్యమయినంత ఎక్కువగా సహకార సూత్రాన్ని అవలంబించడం, సమస్త జీవన రంగాలను స్పృశించగల సహకార సమాజ వ్యవస్థ పథకాన్ని రూపొందించడమే మన జాతీయ విధానం.

"సహకారోద్యమం శీఘ్రగతిని పెరుగుతూ మారుతున్న అవసరాలకు అనుగుణ్యంగా విస్తృతి పొందుతున్నది. ఇప్పుడు ప్రాథమిక సహకార సంఘాలలో 34.5 మిలియన్ల మందికి పైగా సభ్యులు చేరారు. నిర్వహణ ధనం రూ. 1,800 కోట్లకుపైగావుంది. మార్కెటింగ్ సంఘాలు, ప్రాసెసింగ్ సంఘాలు, చెరకు సహకార సంఘాలు, పారిశ్రామిక సహకార సంఘాలు మొదలైన కొత్త తరహా ప్రాథమిక, కేంద్ర సంఘాలు అధిక సంఖ్యలో నెలకొల్పబడుతున్నాయి. అత్యవసర పదార్థాల ధరలను అదుపులో పెట్టడానికి 50,000 అంతకు ఎక్కువ జనాభాగల పట్టణాలలోనూ, పారిశ్రామికయూనిట్లలోనూటోకు, ప్రాథమిక వినియోగదార్ల సంఘాలకు ప్రభుత్వము ఆర్థిక సహాయం, ఇంకాఇతర సదుపాయాలు కల్పిస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక, బహుళార్థ సాధక, మార్కెటింగ్ సంఘాల ద్వారా వినియోగ వస్తువుల పంపిణీ కొరకు ఒక సహాయక పథకం కూడా వుంది.

"ముఖ్యమైన ఈ కార్యక్రమాలను సమర్థవంతంగానూ, నిజాయితీగాను నిర్వహించవలసిన ప్రాథమిక బాధ్యత రాష్ట్రాలలోని అనధికార కార్యకర్తలపై వుంటుంది. ప్రతిచోటా కూడా నూతన కార్యకర్తలు ఈ ఉద్యమానికి ఆకర్షితులు కాగలరని ఉద్యమనాణ్యతను పెంపొందించడానికి దీక్షాసక్తులతో యత్నాలు జరగగలవని విశ్వసిస్తున్నాను.

శాంతియుత సాధనాలద్వారా విభేదాలను పరిష్కరించుకోవాలనే నాగరిక సమాజ సూత్రాలపట్ల విశ్వాసాన్ని ప్రకటింపజేస్తూ ప్రతి భారత పౌరుని నుంచి ప్రతిజ్ఞ తీసుకునే ఉద్యమంలో సహాయపడవలసి దిగా సహకార కార్యకర్తలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.సహకారోద్యమ ప్రాథమిక సూత్రాల (ఐక్యత, సాంఘిక బాధ్యత)కు ఇది అనుగుణమైనది.

ఈ వారంలో జరిగే ఉత్సవాల ఫలితంగా సహకార కార్యకర్తలు, వారి ముందున్న జటిలమైన కార్యభారాలు వహించడానికి ఇతోధికోత్సాహాన్నీ, శక్తిని పొందగలరని విశ్వశిస్తున్నాను.

శ్రీ ఎస్. కె. డే

"సహకార మంత్రిత్వశాఖ యిప్పటికి రమారమి అయిదు సంవత్సరాల నుంచి పనిచేస్తున్నది. మన దేశంలో సహకార సంస్థలు రమారమి 50 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నవి. వాటి స్వభావం, అవి సాధించిన ఫలితాలు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా వుంటున్నవి ఇటీవలి సంవత్సరాలలో సహకార రంగంలో సరికొత్త పునరాలోచన ప్రారంభమైనదని చెప్పవచ్చు. మనము యే సోషలిస్టు పద్ధతి సమాజస్థాపనకై బద్ధులమైవున్నామో ఆ సమాజపు వెన్నెముక సహకారం అనే విషయాన్ని అందుకు సంబంధించినవారందరూ నెమ్మదిగానే అయినా క్రమంగా గుర్తిస్తున్నారు. అలాగే, వ్యవసాయ ప్రధానమైన భారతదేశపు ఆర్థిక వ్యవస్థకు సహకార పరపతి ముఖ్యమైనది అయినప్పటికీ, ఆర్థిక వ్యవస్థ యితర విభాగాలు కూడా సహకారం దిశకై ప్రయాణించనిదే యెక్కువ ప్రయోజనం లేదనే విషయంకూడ గుర్తించబడుతున్నది. సహకార మంత్రిత్వశాఖ ప్రణాళికాసంఘం తరపున నియమించబడిన అరు కార్యనిర్వాహకవర్గాలూ, ఆయా విషయాలకు సంబంధించిన కేంద్ర మంత్రిత్వశాఖలు తగినంత కృషిచేసిఅంతకుక్రితం మంత్రిత్వశాఖ లేక జాతీయ సహకారాభివృద్ధి సంఘంచే నియమింపబడిన కార్యనిర్వాహకవర్గాల కృషికితోడ్పడగలవు. చతుర్థ పంచవర్షప్రణాళికలో ఆర్థిక వ్యవస్థ అన్ని విభాగాలలోనూ, సహకారానికి, యీ పరిశీలనల ఆధారంపై, విశిష్టమైన స్థానం వుంటుంది.

ఈ లోపున, యెన్ని పరిమితులు వున్నప్పటికీ, ఫలితాల సాధనకై మంత్రిత్వశాఖ కృషి సలుపుతున్నది. యిందులో విశేషమేమంటే. సహకారోద్యమంలో పుట్టిపెరిగి జాతీయ స్థాయిన దుకొంటున్న ఫెడరల్ సంస్థలను ప్రోత్సహించుట ద్వారా ఆత్మవిశ్వాసము, ఆత్మ శిక్షణలకు ప్రోది చేయబడుతున్నది. వాస్తవమైన సహకార సూత్రాల అమలుకై జాతీయ సహకార యూనియన్ కృషిచేస్తున్నది. అది యెంతో ధైర్యంతో ముందుకువచ్చి సహకారంలో విద్యాశిక్షణల యావత్తు బాధ్యతను ప్రత్యక్షంగా తాను స్వీకరించినది. అయితే, సహకార రంగం అభివృద్ధికై, ప్రభుత్వం కూడా యెప్పటివలెనే తన వంతు బాధ్యతను తాను నెరవేర్చగలదు. కాని సహకారం ప్రయోగమం కావలెనంటే, దాని అభివృద్ధికై మొదట సహకారోద్యమమే చర్య గైకొనడం అత్యవసరం కాబట్టి, సహకారోద్యమాన్ని ప్రజాసేవా పథంలో నడిపించడానికై ప్రజలు పూనుకోవాలి.

పరిస్థితిని పూర్తిగా అర్థంచేసుకొనడానికి ముఖ్య కీలకం విద్య. ఈ విషయంలోనే, జాతీయ సహకార యూనియనూ, రాష్ట్రాలలో దానివంటి సంస్థలో కూడా చరిత్రాత్మకమైన పాత్రను నిర్వహించవలసి వున్నది ఒక వుద్యమం తన అభివృద్ధికై ప్రభుత్వ సహాయంపై ఆధారపడినంత కాలం అది ప్రభుత్వ అజమాయిషీకింద వుండవలసి వస్తుంది. కాబట్టి, యీఉద్యమం మనం సంకల్పించిన ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజానికి కుడిభుజంగా వుండవలెనంటే, ఆర్థికంగా, సాంకేతికంగా, పరిపాలనా విషయకంగా అది తన కాళ్లమీద తాను నిలబడాలి. ఈ సంవత్సరం సహకార వారోత్సవం, యీ విషయాన్ని ఇనుమిక్కిలిగా ప్రజల దృష్టికి తేగలదని నేను ఆశిస్తున్నాను. ఈ సందర్భంలో సహకార యూనియన్‌కి నా శుభాకాంక్షలు.

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలకన్నపైవేటువిద్యాసంస్థలయందు బోధనా పద్ధతి, విద్యార్థుల ఉత్తీర్ణత ఎక్కువ కనిపిస్తుందన్నాడు. మూడవ ప్రణాళికలో 55 కోట్లు ఖర్చు అయినదనీ, ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నంత ఏ రాష్ట్రములో అదనపు పన్నులు లేవనీ ప్రణాళికను సమగ్రవంతంగా నిర్వహించుటకు ఈపన్నులు తలపెట్టవలసి వచ్చిందనీ ముఖ్యమంత్రి వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణమువల్ల యావత్ భారతదేశమునకు లాభమే కావున, కేంద్ర ప్రభుత్వము తగురీతి దానికి సహాయము చేయవలయునని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త గూడెం ధర్మల్ పవర్ స్టేషన్‌వల్ల ఆంధ్రప్రదేశులో విద్యుచ్ఛక్తి కొరత కొంత తీరగలదన్నారు. ప్లానింగ్ ఫోరం కార్యదర్శి శ్రీ యస్. యల్. భీమరావు నివేదిక చదివారు. దేవాదాయధర్మాదాయ శాఖామంత్రిణి శ్రీమతి సదాలక్ష్మికూడ హాజరైనారు.

పిల్లలప్రత్యేక వార్డుకుశంకుస్థాపన

పిల్లల ప్రత్యేక వార్డుకు కూడా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. సభకు ఆరోగ్యశాఖమంత్రి శ్రీ యస్. ఆర్. వై. శివరామప్రసాద్ అధ్యక్షత వహించినారు. ఆసుపత్రి చైర్మన్ కే. కమిటీఅధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి స్వాగతమిస్తూ నేడు ప్రజలకు మందులపైన ఎక్కువమొత్తు పెరిగినదనీ ప్రతిగ్రామములో క్షయవ్యాధిక ప్రజలు బలి అవుతున్నారని జిల్లాలో ఒక టి. బి. ఆసుపత్రి అవసరమనీ తెలియజేశారు. ఆరోగ్యశాఖ డైరెక్టరు డా॥ ఎ. టి. యం. ఎ. భాదర్ తమశాఖ కార్యకలాపాల్ని తెలియజేశారు. జిల్లా ఆసుపత్రి మెడికల్ ఆఫీసరు డాక్టరు గులాంనబి నివేదిక సమర్పించారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ ఉపన్యసిస్తూ ప్రజల ఉదార సహాయముతో పిల్లల ప్రత్యేకవార్డు నిర్మించుకొనుట చాల సంతోషకరమైన విషయమనీ ఆంధ్రలోని జిల్లాలకన్న నిజామాబాదుజిల్లా ధనవంతమైనదనీ అన్నారు.

ముఖ్యమంత్రి ఉపన్యసిస్తూ నిజామాబాదులో దానశీలురు ఎక్కువ ఉన్నారనీ రక్షణనిధికి లక్షలిచ్చినవారు పిల్లల వార్డుకు 22వేలు ఇవ్వడం విశేషము కాదనీ ప్రస్తావించారు. నిజామాబాద్‌లో మెడికల్ కాలేజి అవసరమున్నదనీ గాంధీమెడికల్ కాలేజ్ హైద్రాబాదులో ఏర్పాటు చేయుచున్నప్పుడు దాని నిజామాబాదులో ఏర్పాటుచేయవలయుననీ తాను భావించాననీ ఆయన ప్రస్తావించారు. నిజామాబాదు జిల్లాలో కే. వి. గంగాధర్ (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) కృతజ్ఞతలు చెప్పారు.

సిరిమావో- కృశ్చేవ్ సంయుక్త ప్రకటన విడుదల

కొలంబో, నవం 1

అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి సింహళ ప్రభుత్వంలో ముఖ్యముగా ప్రధాని సిరిమావో బండారు నాయికే కావిస్తున్న కృషిని రష్యా ప్రభుత్వం అభినందిస్తూ ఆసియాలోను తత్రాపి ప్రపంచంలోను శాంతి పరిరక్షణకు సింహళ ప్రభుత్వం కావించే ప్రయత్నాలను బలపరుస్తున్నట్లు సంయుక్త రష్యా-సింహళ ప్రకటనలో తెలుపబడింది.

కృశ్చేవ్ -సిరిమావో చర్చల అనంతరం వెలువడవలసిన సంయుక్త ప్రకటన ఈ వేళ ఒకే సారి సింహళ రాజధాని కొలంబో నుండి రష్యా రాజధాని మాస్కోనుండి విడుదల చేశారు.

సిరిమావో బండారు నాయకే 9 దినాల రష్యా పర్యటనతరం నిన్ననే కొలంబో చేరారు.

సింహళం ఆహ్వానం పై కొలంబోలో ఆసియారాజ్యాలు సమావేశమై చైనా-ఇండియా సరిహద్దు వివాదానికి కావించిన కృషిని కూడా రష్యా ఈ సంయుక్త ప్రకటనలో అభినందించింది.

రష్యా ప్రభుత్వము- ప్రధాని కృశ్చేవ్ ప్రపంచ వివాదాల తీవ్రత సడలింపునకు అందిస్తున్న తోడ్పాటును సింహళ ప్రధాని ఈ ప్రకటనలో ప్రశంసించారు.

ఈ సంయుక్త ప్రకటన 5 పేజీలుంది. అన్ని ప్రధాన సమస్యల పట్ల ఉభయతాం పక్షాల అభిప్రాయం ఇందులో వ్యక్త పరుచబడింది;

మాస్కోలో జరిగిన ఇటీవలి అణ్వస్త్ర నిషేధపు పాక్షిక ఒప్పందం కూడా ఈ ప్రకటనలో అభినందించబడింది.

అంతర్జాతీయ వివాదాల్లో శాంతియుత పరిష్కార విధానాలను సరించాల్సిన ఆవశ్యకతను ఉభయ ప్రధానులు ఈ ప్రకటనలో వక్కాణించారు.

—....

వైద్యుల రమణరావు కేసు:

డిఫెన్సు సాక్ష్యులుగా 31మంది ప్రముఖులను పిలవాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, నవం 1

నగర ఎక్సిమిదవ మెజిస్ట్రేట్ శ్రీ ఐ. రామనారాయణరెడ్డి పర్యవేక్షణలో ఐ. పి. సి. 500 సెక్షన్ క్రింద (పరువు నష్టం దావా) "ఆంధ్ర హెరాల్డు" అను ఇంగ్లీషు వారపత్రిక సంపాదకుడు వైద్యుల రమణరావు కేసు విచారణ జరుగుతున్నది. నిజాం ధర్మకర్తృత్వ నిధి కార్యదర్శి ఖాన్ బహద్దూర్ తారా పూర్వాలా శ్రీ రమణరావుపై పరువు నష్టం దావా వేశాడు. రమణరావు తన పత్రికలో పరువు నష్టం కలిగే విధంగా రెండువ్యాసాలు వ్రాసినట్లు తారాపూర్వాలా ఆరోపించిన విషయం మా పాఠకులకు విదితమే.

శ్రీ వైద్యుల రమణరావు డిఫెన్సు సాక్షులుగా 31 మంది ప్రముఖ వ్యక్తులను పిలవాలని కోర్టుకు రమణరావు విజ్ఞప్తి చేశారు. వారిలో ఈ క్రింది వారు కూడా ఉన్నారు.

హైద్రాబాద్‌నిజాంనవాబు, ప్రిన్స్ మొకర్రంజా బహద్దూర్, శ్రీ వి. పి. మీనన్. డిప్యూటీ యార్జంగ్, కల్లూరిచంద్రమౌళి, అడ్వొకేట్ జనరల్ డి. నరసరాజు, లా కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణస్వామి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి యమ్. పి. పాయ్ శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి, జస్టిస్ గోపాలరావు ఎక్బోటే కూడా ఉన్నారు.

....—

ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ కె. సి. మహేంద్ర మృతి

బొంబాయి, నవం 1

ప్రముఖ భారతీయ పారిశ్రామిక వేత్త శ్రీ కె. సి. మహేంద్ర నిన్న సాయంత్రం గుండెపోటు వ్యాధితో మృతిచెందారు.

14 వ సంయుక్త వారం

ఊహించనంతటి వినోదవంతమైనచిత్రం

రావల్ ఫిలిమ్స్ :

దిల్ హీ తో హై

★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సబితాఛటర్జీ.

జమ్‌ఖుడ్ హైద్రాబాద్ | నటరాజ్ సికింద్రాబాద్

ఆటలు : 3-30, 6-30, 9-30.

మరియు

పిక్చర్ ప్యాలెస్- నిజామాబాద్ -శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రవణానందమైన సంగీతంతో, ప్రేక్షకుల నాకర్షించే అత్యుత్తమ ప్రణయగాథా చిత్రాన్ని ఇంతవరకెన్నడూ చూచియుండలేదని వేలాది ప్రేక్షకులు పొగడుచున్నారు.

విక్రం ప్రొడక్షన్స్ (మద్రాస్)

"ప్యార్ కియా తో డర్నా క్యా"



తా: షమ్మీకపూర్, బి. సరోజాదేవి, ప్రాణ్, సుభాషిణి, ఆగ, పృథ్వీరాజ్ కపూర్. ఓంప్రకాష్, హెలెన్, నజీర్ హుసేన్.

నిర్మాణం: మరియు దర్శకత్వం: బి. ఎస్. రంగా.

సంగీతం: రవి. పాటలు: షకీల్.

నౌరంగ్- హైద్రాబాద్, ఏర్ కండిషన్డు. మనోహర్- సికింద్రాబాద్.

రెండు థియేటర్లలో నేడు, రేపు 4 ఆటలు : 12-15, 3-15, 6-30, 9-30.

నౌరంగ్‌లో మాత్రమే ఉ॥ 11-00 నుండి 1-00 గం. మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

మరియు మోహన్- బారంగాబాద్ విజయ- లాతూర్

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ఆకర్షణీయమైన నృత్యములుగల 9 రీల్స్ మరియు 8 పాటలు గల అద్భుత విషాదరస చిత్రం.

ఎవరెస్టు పిక్చర్స్:

సునేరి నాగిన్

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ. సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

రాయల్ హైద్రాబాద్ | కృష్ణా హైద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

తదుపరి మార్పు: నటరాజ్-సికింద్రాబాదు.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A.
for the Golkonda Publications Ltd at Golkonda
Printing Press, Hyderaba A. P.